

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com




ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ, 6వ వార్డుల్లో ఇండ్ల పట్టాలు, మంచినీటి సమస్యను పరిష్కరించి మీ ముందుకు వచ్చానని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 5,6 కృష్ణ, యాదవ కాలనీలో రమణారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులలో కాలనీ వాసులను నేరుగా కలిసి ఇంటింటికి తిరుగుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఇన్‌చార్జి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. రెండు వార్డుల్లో పర్యటించిన అనంతరం రమణారెడ్డి మాట్లాడారు. కృష్ణ కాలనీ, యాదవ్ కాలనీలోని ప్రజలకు

మిగతా2లో...

కేసీఆర్ సంక్షేమ పథకాలు చూసి ఆదరించాలి

- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడె నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేసీఆర్ సంక్షేమ పథకాలు చూసి ఆదరించాలని, మీ ఇంటి గిరిజన బిడ్డను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడె నాగజ్యోతి కోరారు. జ్యోతక్క గెలుపు కోసం 16 గ్రామాల ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, పూలతో, హారతులతో ఘనస్వాగతం పలికారు. సరదాగా వారితో కలిసి బతుకమ్మ ఆడి, గ్రామ దేవతలను బడే నాగజ్యోతి దర్శించుకున్నారు. గురువారం మండలం లోని గ్రామాలు పుట్ఫారం, సోమల గడ్డ, రంగాపూర్,బాలాజీ నగర్,



సంద్రగూడెం, పాపయ్య పల్లె, గాంధీనగరం, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మాందాపురం, టాప్పమంచ, ప్రాజెక్ట్ నగరం, మోట్లగూడెం, నేతాజీనగర్ తండా, అమృత తండాలో ఎన్నికల

మిగతా2లో...




కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు : అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి

సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు అడిగే హక్కు లేదని వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలంలోని ఎబీ తండా, చింత నెక్కొండ, బట్టు తండా, తూర్పు తండా, గుగులోత్ తండా, ఏనుగల్, మాల్యా తండా, ముడేత్తుల తండా, శ్రీనగర్, కొంకపాక, గోపన పల్లి, అనంతారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు,



మహిళలు, ప్రజలు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, మంగళ హారతులతో రమేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం అరూరి రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాం లో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయా లు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని

మిగతా2లో...

హన్మకొండ జిల్లాలో...

5.08లక్షల మంది ఓటర్లు

- 119 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు
- 'మిషన్ 29'లో 'పశ్చిమ'
- 10 శాతం పోలింగ్ పెంపు లక్ష్యం..
- వరంగల్ పశ్చిమలో 15
- పరకాలలో 28 మంది అభ్యర్థులు
- 2,324 మంది సిబ్బంది
- వివిఎస్, వివిబిల ఏర్పాట్లు
- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో తాజా లెక్కల ప్రకారం 5 లక్షల 8 వేల 218 మంది ఓటర్లున్నారని, ఈనెల 30వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ ఓటర్లను కోరారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటును ఓటరు జాబితాలో తనిఖీ చేసుకోవాలని కోరారు. జిల్లాలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలున్నాయని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వరంగల్ పశ్చిమలో 15 మంది, పరకాల నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులున్నారన్నారు. ఇందుకనుగుణంగా 'పశ్చిమ'లో 1 ఇయు, పరకాలలో 2 ఇయులను వినియోగించనున్నట్లు చెప్పారు. పరకాల నియోజకవర్గంలో 2 లక్షల 21 వేల 439 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు

మిగతా2లో...

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను నమ్మొద్దు
- భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య, సీపీఎం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీ గిరిజన పేదల హక్కుల కై పోరాడేది ఎర్రజెండా అని వాటి సాధనకై పోరాడే సీపీఎం పార్టీని అసెంబ్లీకి పంపించాలని, ఈ ఎన్నికల్లో సిపిఎంను ఆదరించాలని నియోజకవర్గాన్ని అబివృద్ధి చేస్తా అని భద్రాచలం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం వాజేడు మండలంలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కుంజా బొజ్జి, సున్నం రాజయ్య వల్లే అభివృద్ధి జరిగిందని అన్నారు. నిత్యం పేదల



పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీ అని, పోడు భూములకు పట్టాలు, తునికాకు బోనస్ నిధులు, కూలి రేటు పెంపు పోరాటాలు చేసి సాధించిన ఘనత సీపీఎందని అన్నారు. పేదలకు ఇంటి జాగా కోసం గుడిసెల పోరాటం నిర్వహిస్తుందని, తనను అసెంబ్లీ కి పంపిస్తే సమస్యలు పరిష్కారం అయ్యే దాక పోరాడుతా అని హామీ ఇచ్చారు. పోరాట చరిత్ర కలిగిన పుల్లయ్యను గెలిపించడం ద్వారా పేదల పక్షణ మాట్లాడే గొంతు అసెంబ్లీలో ఉంటుందని అన్నారు.ఏనాడైనా ఇలాంటి పోరాటాలు కాంగ్రెస్, బీఆర్ ఎస్ చేసాయా అన్నారు. నిరంతరం పేదల పక్షణా నిలిచే సీపీఎంను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత

మిగతా2లో...

నేను పాలకుడిని కాదు... ప్రజా సేవకుడిని

- నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై అపర భగీరథుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తూ అనునిత్యం ప్రజాసేవకుడిగా పనిచేస్తున్నానని, దానికి ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి నిలువెత్తు సాక్ష్యం అని నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో అశోక్ నగర్, చిలకమ్మ నగర్, చిలకమ్మ తండ, దబ్బీర్ పేట, కీర్య తండా, అయోధ్య నగర్, బండమీది మామిడి తండ, మనుబోతుల గడ్డ, ఖానాపురం గ్రామాలలో రెండో విడత ప్రచారం నిర్వహించారు.



మహిళలు బతుకమ్మలు, కోలాట ఆటపాటలతో ఘనం గా స్వాగతం పలికారు. ప్రచారంలో పెద్ది ప్రజలతో మాట్లాడుతూ... మండలంలో ఉన్న మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. గత ప్రభుత్వాలు

మిగతా2లో...

గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పరకాల

మండలంలోని పైడిపల్లి, నాగారం, వేల్లంపల్లి గ్రామాల్లో పరకాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ హాజరయ్యారు. పల్లెలో ఆడపడుచులు మంగళ హారతులతో బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతూ అధిక మెజార్టీతో గెలిపించి ముందుకు తీసుకెళ్తామని ఆశీర్వదిస్తున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.... పని చేసిన నాయకుడు, పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరు లేరని, అభివృద్ధి చేసిన నాయకుడు ఒక్క ధర్మారెడ్డి అన్ని కులాల



వారిని సమన్యాయం చేస్తూ నియోజకవర్గంను ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. గుండా ఇజం లేని రాష్ట్రంగా ఉండాలంటే, ప్రశాంత వాతావరణం ఉండలాంటే ముఖ్య మంత్రి కేసీఆర్ ఉండాలని

మిగతా2లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం నవంబర్ 17, 2023 www.navatelangana.com

5.08లక్షల మంది ఓటర్లు

1 లక్షా 8 వేల 280 మంది, మహిళలు 1 లక్షా 13 వేల 154మంది ఉన్నారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవ ర్గంలో 2లక్షల86వేల 779 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 1 లక్షా 41 వేల 666 మంది, మహిళలు 1 లక్షా 45వేల9మంది ఓటర్లున్నారన్నారు. జిల్లాలో 48వేల 122 ఓటరు గుర్తింపు కార్డులకుగాను 43వేల700 ఓటర్లు గుర్తిం పు కార్డులను పంపిణీ చేశామన్నారు. మరో 4,104 కార్డులు మరో వారం రోజుల్లోపు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 484 పోలింగ్ కేంద్రాలకు 50శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నారు. పోలిస్ అధికారుల సూచనల మేరకు సమస్యాత్మక కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలకు వెలుపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 నియోజకవర్గాల్లో అతితక్కువ పోలింగ్ శాత ముండడం, ఇందులో వరంగల్ పశ్చిమ నియో జకవర్గం కూడా ఉందన్నారు. దీంతో ఎన్నికల సంఘం 'మిషన్ 29' పేరిట ప్రత్యేక కార్యచరణ ప్రకటించిందన్నారు. 'పశ్చిమ'లో గత ఎన్నికల్లో 59 శాతం మాత్రమే పోలింగ్ నమోదైం దన్నారు. ఈ ఎన్నికల్లో అదనంగా 10 శాతం పోలింగ్‌ను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాట్లు చెప్పారు. దివ్యాంగులు, 80 ఏళ్ల దాటిన వయోవృద్ధులు 12 డి ఫారమ్ ద్వారా హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. 671 మందికి ఈ విధమైన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 12 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ సౌకర్యం కల్పించనున్నామన్నారు. 3,553 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోనున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోని పక్షంలో మళ్లీ ఓటు హక్కును నవంబర్ 30న వినియోగించుకోవడానికి అవకా శముండదన్నారు. ఈ విషయం పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న ఓటర్లు గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 3,553 మంది పోస్టల్ బ్యాలెట్ తీసుకున్నారన్నారు. వారందరూ ఈనెల 20వ తేదీన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోగాని, వారికి పోలింగ్‌పై శిక్షణనిచ్చే క్రమంలో ఏర్పాటు చేసిన కేంద్రంలోగాని ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందికి సైతం ప్రత్యేకమైన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్ ఇన్ ఫర్మేషన్ స్లిప్ (విఐఎస్), ఓటర్ అసిస్టెన్స్ బూత్ (వీఎబి)లను ఓటర్లు వినియోగించుకోవాలన్నారు. విఐఎస్‌లను ఈనెల 25వ తేదీలోపు ఇంటింటికీ పంపిణీ చేయడం పూర్తి చేస్తామన్నారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ అసిస్టెన్స్ బూత్ (వీఎబి)ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విఐఎస్ ఎవరికైనా అందకపోతే వీఎబిల్లో తమ ఓటు ఏ బూత్‌లో వుందో చూసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాల్లో ఎన్నికలకు సంబంధించి 2,324 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. వరంగల్ పశ్చిమలో 239 పోలింగ్ కేంద్రాలకు గాను 287 మంది చొప్పున పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులను నియమించడంతోపాటు 574 మంది ఒపిఓలను నియమించినట్లు చెప్పారు. 'పశ్చిమ' నియోజకవ ర్గంలో మొత్తం 1,148 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు వివరించారు. పరకాల నియోజకవర్గంలో 245 పోలింగ్ కేంద్రాలుండగా, 294 మంది చొప్పున పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారుల తోపాటు 588 మంది ఒపిఓలను నియమించామన్నారు. మొత్తంగా పరకాల నియోజకవర్గంలో 1,176 మంది సిబ్బందిని నియమించామన్నారు. హన్మకొండ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో 58, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 61 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలుగా గుర్తించినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

భారీ బందోబస్తు ఏర్పాటు : సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారి

హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి భారీ బందోబస్తును ఏర్పాటు చేయ నున్నట్లు వరంగల్ సెంట్రల్ డిసిపి అబ్దుల్ బారి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో 18 సెక్షన్‌ల పారా మిలటరీ దళాలను వినియోగించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశామ న్నారు. 425 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని నియ మించనున్నామన్నారు. పరకాల నియోజకవర్గంలో బిఎస్ఎఫ్ దళాలతోపాటు పోలీసు సిబ్బందిని నియమించి శాంతియు తంగా ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధం చేసినట్లు చె ప్పారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా..

2018 ఎన్నికల ప్రచారంలో ఇండ్ల పట్టాల సమస్యను, నీళ్ల సమస్యను లేకుండా చేస్తానని హామీ ఇచ్చానని, దాని ప్రకారం ఈరోజు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా జీఓ ఏర్పాటు చేసి ఇండ్ల పట్టాలను అందిచారని అన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన గోదావరి జిల్లాలను అందిచామని తెలిపారు. ఇప్పటికే భూపాలపల్లి పట్టణాన్ని కేసీఆర్, కేటీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. భూపాలపల్లికి మెడికల్ కళాశాల, జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాల యాలను ప్రారంభించుకున్నామని అన్నారు. భూపాలపల్లి పట్టణానికి ఔటర్‌రింగ్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, పట్టణానికి నాలుగు వైపులా స్మశాన వాటికలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇచ్చిన హామీలను దాదాపు 90శాతం పూర్తి చేసి ఓటు అడుగుతున్న క్రమంలో విజ్ఞులైన ప్రజలు మరో అవకాశం కల్పించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనిక శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సింగన వేణి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించాలి

గణపురం : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి కార్మికులందరూ పార్టీలకతీతంగా బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రతి కార్మికుడు కష్టంలో నా శక్తి మేర పని చేశానని భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం సింగరేణి కాకతీయ ఖని 8 ఇంక్లైన్ ఓసిత్రీలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ తో కలిసి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి ఎంతోమంది సింగరేణి కార్మికుల కుమారులకు ఉద్యోగావకాశం కల్పించారని,మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి చేసుకుంటే రానున్న రోజులలో సింగరేణి సంస్థ మరింత బలోపేతం చేస్తారని అన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పిన, రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మైన్‌లను కూడా ప్రైవేటీకరణ చేయకుండా కాపాడేందుకు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు.

ఆదరించండి మరింత అభివద్ధి చేస్తా

భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేశారని మరొసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కొండాపురం సీతారాంపురం, అప్పయ్యపల్లి, నగరంపల్లి గ్రామాలలో పర్యటించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మూడు గంటలు కరెంటు ఇస్తామని చెప్పడం విడ్డూరం అన్నారు. కొందరి సెంటిమెంట్ కు లొంగిపోతే బాధలు తప్పమన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పోలసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సర్పంచులు రామంచ భద్రయ్య ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు చూసి ఆదరించాలి

ప్రచారం నిర్వహించారు. గోవిందరావుపేట మండల అధ్యక్షులు సూరపు నేని సాయికుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు, మూడు మండలాల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి తుమ్మల హరిబాబు, ఆజ్మీర ధరమ్ సింగ్ సర్పంచులు, ఎంపీటీసీలు సీనియర్ నాయకులు ఉద్యమకారులు రైతు కోఆర్డినేటర్లు, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. తన వద్ద ప్రజ బలం ఒక్కటే ఉన్నదని తనను గెలిపించాలన్నారు. తమనాయకులు కార్యకర్తలపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. కాంట్రాక్టుల పేరుతో వేల కోట్లు దోచుకుని దాచిపెట్టిన ధనాన్ని పంచిపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధప డ్డారని అన్నారు. వారి మాయమాటలు నమ్మి మోస పోవద్దన్నారు. స్థానిక ఎమ్మెల్యేను నమ్ముకుంటే మన ఊర్లకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు. రాబోయే కేసీఆర్ ప్రభుత్వంలో రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళల అందరికీ రూ.3000 జీవన భృతి ఇస్తామని మేనిఫెస్టోలో కెసిఆర్ పెట్టారన్నారు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంటు ఇస్తే చాలని అంటున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గ్రామాలలో ప్రతి గుడిసె పక్కా ఇల్లులుగా మారినంకనే నేను ఇల్లు కట్టుకుంటానని అన్నారు. ఐదు సంవత్సరాల నుంచి ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉంది కాబట్టి మన ప్రాంతం వెనుకబడి ఉందన్నారు. ములుగు నియోజకవర్గలో కాంగ్రెస్ బిజెపి వాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. సీఎం సహకారంతో ములుగు జిల్లా ఏర్పడిందని, మల్లంపల్లి మండలం, ఏటూర్‌నాగారం ఆర్డిఓగా, నూతన ఫైర్ స్టేషన ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాల ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో అక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని చేతగాని పార్టీలు తెలంగాణలో చేస్తామని మాయ మాటలు చెప్తున్నారని అన్నారు. రైతు బంధు గహలక్ష్మి దళిత బంధు సంక్షేమ పథకాలను అమలు చేయకూడదని ఎన్నికల కమిషన్ కి కాంగ్రెస్ పార్టీ లేఖ రాసి ఆపేసింది అన్నారు. కాంగ్రెస్ బిజెపి కుట్రలను తిప్పి కొట్టడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. తనను నన్ను ఒక్కసారి దీవించండని, యువత భవిష్యత్తుకు బాటలు వేస్తానని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్నలక్ష్మారెడ్డి, రైతు సమన్వయ కమిటీ సభ్యులు పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ఆలూరు శ్రీనివాసరావు, మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు బుర్ర సురేందర్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, గోవిందరావుపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉట్ల పృధ్వీరాజ్, గోవిందరావుపేట సర్పం చుల ఫోరం అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్, అధికార ప్రతినిధి బూరెటి మధు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, ఎంపీటీసీ లౌడియ రామచందర్ పార్టీ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు భూక్య సుమలతతో పాటు, మండల, జిల్లా రాష్ట్ర సీనియర్ నాయకులు ఎంపీటీసీ పరిధి క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు 100 ఓట్ల ఇన్‌చార్జీలు, సోషల్ మీడి యా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు : అరూరి

అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు.

మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో వర్ధన్నపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు మాలోతూ ప్రమీల, గటిక సుష్మ, బానోతు విజయ,భట్టు అమ్మి నాయక్,గుగులోతు మోతిలాల్,ధం శెట్టి సంధ్యారాణి,వర్కాల రమేష్,పంజా మహేష్, తౌటి దేవేందర్,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి



మెజారిటీతో గెలిపించాలని కోరారు.గతంలో కాంగ్రెస్ నుండి గెలిచినా కుంజా సత్యవతి, ప్రస్తుతం వున్న పోదేం వీరయ్యలు పేద ప్రజలను దోచుకున్నారని అన్నారు. అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. సమాజంలో సామజిక వివక్షకు గురయ్యే దళితుల వద్ద దళితబంధు పేరుతో లక్షల రూ పాయలు దండుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీ లు మారే బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ అని, ఆయన పేదల సమస్యలు తెలియవని అన్నారు. ఎలాంటి నీతిలేని వారిని ఓట్లేసి గెలిపిస్తే ఇబ్బందులు తప్పవని అన్నారు. అరుగుంటపల్లి నుండి గుమ్మడి దొడ్డి వరకు ఇంటింట ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డ్ సాంబశివ, ఎండీ దావూడ్, రాజేందర్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, మండల నాయకులు దామోదర్,దేవయ్య, కష్ణ బాబు, సంతోష్,రమాదేవి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేను పాలకుడిని కాదు... ప్రజా సేవకుడిని

చేయని పోడు భూములకు తెలంగాణ రాష్ట్రం హక్కు పత్రాలు అందించి, పోడు భూముల రైతులకు రైతుబంధు అందించిందని అన్నారు. రానున్న కాలంలో గిరిజనేతరులకు కూడా పోడు భూముల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో ఎక్కువగా అసైన్డ్ భూమి ఉందని, అసైన్డ్ భూములను పూర్తిస్థాయిలో సర్వే చేయించి అట్టి భూములకు కూడా పట్టాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. గోదారి జలాలను పాకాలకు తరలించి రైతులకు రెండు పంటలకు సరిపోను నీరు అందిస్తున్నామని అన్నారు. ఒక కోటి 30 లక్షలతో శాశ్వత పంట కాలువలు నిర్మాణం చేపట్టి చివరి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో పంట పొలాలకు నీరు అందిస్తామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 100% సిసి రోడ్ల పనులు పూర్తి చేశామని, మిగిలి పెండింగ్లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామాలలో ఉన్న మహిళలకు మహిళా బిల్డింగులు నిర్మాణం చేశామని అన్నారు. ఎన్నో ఏండ్లు కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాం.. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ప్రతిపక్షాలతో కొట్లాడి తెలంగాణ అభివద్ధికి సహకరించాలని అన్నారు. గతంలో గెలిచిన కాంగ్రెస్ నాయకులు ప్రజలను పాలించడమే తప్ప అభివద్ధి శూన్యమని అన్నారు. మండల నలుమూల అభివద్ధి చేసిన మీ బిడ్డగా అడుగుతున్నాను ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తున్నానని అన్నారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్. మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ లు గొర్రె కవిత రవి, బానోతు నీలమ్మ రాజు, అశోక్, వెంకన్న హట్య తదితర క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ఇంటింటి ప్రచారం

అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా మొత్తంలోనే ఎక్కువ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంను అభివృద్ధి చేసారని అన్నారు. పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాధర్మారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిన తర్వాత రైతు లోకం మంచిగా ఉండాలని వ్యవసాయ స్థిరీకరణ కేసీఆర్ చేసారని,రైతుకు భూమి, నీళ్లు,ఉండాలనుకొని, స్వపరిపాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించారని అన్నారు. రాష్ట్రంను కాంగ్రెస్ చేతిలో పెట్టితే అన్నదాతలు మళ్ళీ ఆగమాగం అవుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మకూడదని అన్నారు. విద్య, వైద్యం సహా అనేక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్

నవతెలంగాణ - ములుగు

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2023-24 సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవ సరమైన మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా దాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు కావలసిన మౌళిక సదుపా యాలు షెడ్, తాగు నీరు వంటి సదుపాయాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అరవింద్‌రెడ్డి, జిల్లా పౌరసఫరాల సంస్థ డీఎం రాములు, డీఆర్డిఓ, డీఎంఓ, ఎంపీఐ, డిఎఓ, జిసిసి మేనేజర్, ఏఓ, ఏఈఓలు, కోనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ హ జిల్లా రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఐకెపి ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని చింతనెక్కొండ, పర్వతగిరి గ్రామాల్లో గురువారం ఆయన ప్రారంభించారు. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించిన ద్యాన్యన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోపు రైతు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203 మరియు కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 ప్రభుత్వ మద్దతు ధర వుంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు నీడ, నీటి వసతి, కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వి ఓ అధ్యక్షులు, సీసీ లు వర్కాల సుధాకర్,కాంతయ్య వి, ఓ ఏ లు,రైతులు పాల్గొన్నారు.

రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు పీ ప్రావీణ్య పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సమక్షంలో పోలింగ్సిబ్బంది రెండవవిడత ర్యాండమైజేషన్ చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియో జకవ ర్గాలకు 79 1 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 3626 మందిని రెండవ విడత ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నా రు. అందులో 909 మంది ప్రిసై డింగ్ అధికారులు ,909 మంది సహాయ ప్రిసై డింగ్ అధికారులు, 1818 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసి స్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీ సర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటార న్నారు. ర్యాండ మైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్య క్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మూడవ విడత ర్యాండమై జేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ బూత్‌ల వారిగా కేటాయిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఈఓ, ఆర్డీవో వాసుచంద్ర, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్ఐసి అధికారి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాలి

- **వరంగల్ తూర్పు ఆర్ఓ షేక్ రిజ్వాన్‌బాషా**

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల వ్యయ నిర్వహణ వివరాలు ఎన్నికల పరిశీలకులకు సమర్పించాలని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వరంగల్ (తూర్పు)106- అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార వ్యవధిలో వ్యయ నిర్వహణకు చెందిన రిజిస్టర్ ను మూడు పర్యాయాలు అనగా ఈ నెల 18, 22, 27 తేదీల్లో బల్దియా ప్రధాన కార్యాలయం లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో అభ్యర్థులు వ్యక్తిగతంగా గాని వారి ఏజెంట్ల ద్వారా ఉ.10.30 నుండి సాయంత్రం 5 గంటల్లోగా కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ కు సమర్పించాలని కోరుతూ నోటీసులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. పైన సూచించిన రోజులలో ఎవరై నా తనిఖీ కోసం రిజిస్టర్‌లను సమర్పించడంలో విఫలమైతే, ఎన్నికల ఖర్చుకు సంబంధించిన రోజువారీ ఖాతాను సమర్పించ డంలో అతను విఫలమైనట్లు భావించబడి శిక్షార్హులవుతారని ఈ సందర్భం గా ఆర్ ఓ తెలిపారు.

సొంతగూటికి చేరిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులైన వడ్డెర కులస్తులను పలువురిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల తాయిలాలతో మభ్యపెట్టి కండువా మార్చగా గురువారం గ్రామ ఎంపీటీసీ బండి అనూష రాజబాబు ఆధ్వర్యంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం బండి రాజబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల తాయిలాలను ఎరచూపి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం నీచ రాజకీయాలకు నిద ర్శనమన్నారు. మంత్రి ఎర్రబెల్లి ప్రజలకు చేసిన సహకారం ఎనలేనిది అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం ప్రతి ఒక్క ఇంటికి చేరింది అని వివరించారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలనలో ప్రతి ఒక్క పల్లె ప్రగతి పథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుడు కాదు ఒక ప్రజాసేవకుడు అని ప్రజలకు తెలుసు అని అభివర్ణించారు. ప్రజల అండదండలు బిఆర్ఎస్ పార్టీకి, ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎల్లవేళలా ఉంటాయి అన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ



- **సీ-విజిల్ యాప్‌పై విస్తృత ప్రచారం చేయాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య**

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గ దర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత, పారదర్శక వాతావరణంలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారుకాగా వారికి గుర్తులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ని మూడు నియోజకవర్గాల్లో 87 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 70 అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించామని 11 మంది అభ్యర్థులు నామినేషన్‌లను ఉపసంహరించుకోగా, పోటీలో 59మంది ఉన్నట్లు వివరించారు. అందులో నర్సం పేట నుండి 16 మంది, వరంగల్ తూ ర్పు నుండి 29 మంది వర్ధన్నపేట 14 మంది ఎన్నికలబరిలో ఉన్నారన్నారు. అభ్యర్థులకు ఎన్నికల పోటీచేసే గుర్తులను కూడా కేటాయించడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు ఈవీఎంల చొప్పున, వర్ధంపేట నియోజకవర్గం ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ఈవీఎంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2023 నవంబర్ 10 తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 7,56,012 ఓటర్లు, 359 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. నర్సంపేటలో 2,32,179 మంది ఓటర్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 2,54, 641 ఓటర్లు వర్ధన్నపేటలో 2,69,192 ఓటర్లు ఉన్నారన్నారు. 283 పోలింగ్ కేంద్రాలు నర్సంపేటకు, 230 పోలింగ్ కేంద్రాలు వరంగల్ తూర్పుకు, 278 వర్ధన్నపేటకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఓటర్లు, దివ్యాంగులు, సౌకర్యవంతంగా ఓటు వేసేలా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మూడు నియోజకవర్గాలకు 791 పోలింగ్ కేంద్రాల్లో 210 కేం ద్రాలను అందులోనర్సంపేటలో 90 వరంగల్ తూర్పులో 57, వర్ధన్నపేట నియోజక వర్గంలో 63 సమస్యాత్మకంగా గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, అధిక భద్రత సిబ్బంది ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈనెల 30న జరిగే పోలింగ్‌కు సుమారు 4300 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించి మొదటి శిక్షణ, రండమైజేషన్ పూర్తయిందని, రెండవ ర్యాండమైజెషన్ చేసి నియోజకవర్గాల స్థాయిలో రెండవ దఫా శిక్షణ నిర్వహిస్తామన్నారు. మోడల్ కూడా కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాలో 30 ఎఫ్ఎస్‌టి, 9 ఎస్ఎస్‌టి, 8 వీఎస్‌టి బృందాల ద్వారా నిత్యం నిఘా ఉంచడం జరుగుతు న్నదన్నారు. ఇప్పటివరకు నర్సంపేటలో రూ.1,10,80,553లు వరంగల్ తూర్పులో రూ. 1,20,37,918లు, వర్ధన్నపేట నియోజకవర్గంలో రూ.1,71,90,087 లు విలువగల బంగారం, గాంజా, లిక్కర్ ఇతర వస్తువులను సీజ్‌చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై 23 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. యడం జరిగిందని అన్నారు.

జిల్లా కలెక్టరేట్లో సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు 261 ఫిర్యాదులు రాగా, వాట్సాప్ ద్వారా 5, సి విజిల్ ద్వారా 72, సోషల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 9, రాతపూర్వకంగా 10 మొత్తం 357 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. ఈనెల 17 నుండి 24 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటికి ఓటర్ సమాచార స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఓటర్ స్లిప్ లలో ఓటరు తన ఓటు హక్కును ఏ పోలింగ్ స్టేషన్కు వెళ్లి వినియోగించుకోవాలో మ్యాప్, లోకేషన్ సమగ్ర సమాచారం అందులో ఉంటుందని తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన 9 పెయిడ్ న్యూస్ లను గుర్తించినట్లు తెలిపారు.

ఫారం-12 డి క్రింద 80 ఏళ్ల పైబడిన ఓట 506 మంది, 128 మంది పిడబ్ల్యూడి ఓటర్లకు ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తు న్నట్లు తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 596 మంది ఫామ్ 12 ద్వారా నమోదు చేసుకున్నారని వారం దరికీ ఓటు హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఈఓ, ఆర్డీఓ వాసు చంద్ర జిల్లా పౌర సంబంధాల అధికారి ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ న్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న పార్టీలకు చరమగీతం పాడాలి

- **జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఆకునూరి మురళీ**

నవతెలంగాణ-నల్లబెల్లి



అసమర్ధత, అబద్ధాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని మోడీ సర్కారు, అవినీతి నియంతత్వ కేసీఆర్ పాలనను ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళీ అన్నారు. మండల కేంద్రంలో జాగో బస్సు యాత్ర 17వరోజు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను వేలకోట్ల కుంభకోణంతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపు లేని అవినీతి జరిగిందని అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగి పోయిందన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థానాలు, కార్మికుల కనీస వేతనాలు అందలేదన్నారు. రైతు బంధు రైతులు కానీ వారి జేబులు నింపుతుందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షను వమ్ము చేసిన నియంతత్వ కేసీఆర్ పాలలను ఓడించి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని ఏటా 2 కోట్ల ఉద్యోగాలు అందిస్తామని భారీ ఏజెండాను ప్రకటించి మొండి చేయి చూపించిందన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసిందని విమర్శించారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్ధిస్తూ వస్తున్నారని వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు.

ఈ మూడుపార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్లు, రాజకీయం చేస్తున్నారని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజ, ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ రమా, వైనాల గోవర్ధన్, అమ్మేష్ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, పులి కల్పన, స్వరూప, నిర్మల, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఎదుట పాత్రికేయుల నిరసన

నవతెలంగాణ-వరంగల్



జనగామ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాప రెడ్డి విలేకరుల పట్ల పరుష పదజాలం ఉపయోగించడంపై వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని జర్నలిస్టులు బల్దియా కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆంగ్లపత్రిక విలేకరి మహేష్ బుధవారం జనగామలో రేవంత్ రెడ్డి బ హిరంగ సభకు కవరేజ్ నిమిత్తం వెళ్లారని తెలిపారు. సభానంతరం కొమ్మూరు ప్రతాపరెడ్డిని మర్యాద పూర్వకంగా ఉమ్మడి జిల్లా ప్రతినిధి కలవగా ఎటువంటి సంభాషణ లేకపోవడంతో వెళ్తున్నా అని కొమ్మూరు ప్రతాప్ రెడ్డికి చెప్పడంతో ఏంటి కోపంగా చూస్తున్నావ్ బెదిరిస్తున్నావా అంటూ ఆయన పరుష పదజాలాన్ని ఉపయోగించారని తెలిపారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తంలో ఉన్న పాత్రికేయులందరం కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
హనుమకొండ
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రవీణ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ గురువారం గొర్రెకుంట, పోతరాజు పల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మందితో పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు ప్రస్తుత పరిస్థితులలో బిఆర్ఎస్ మినహా ఇతర పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఏకుల రాజు, జన్ను లెనిన్,ఇంద మనోజ్, సిలువేరు వసంత్, సౌరం ప్రభాకర్, ల్యాదేళ్ల ఇమ్మానియేల్, కేదాసి ప్రభుదాస్, ప్రభాకర్, వినయ్, సుమన్, మరియా తదితరులు ఉన్నారు.



48వ డివిజన్లో దాస్యం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 48 డివిజన్ దర్గా కాజీపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అభివద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డివిజన్ ప్రజలందరి సమస్యలు తీర్చడంలో ఎల్లప్పుడూ అండగా ఉన్నానని ఇక మీదట కూడా ఉంటానని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీతో తనని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ కార్యకర్తలు శ్రీకాంత్, అంబాల రమేష్, మహమ్మద్ అయుబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వినయ్ భాస్కర్ కు మద్దతు...

కాజీపేట : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు కాజీపేట 47, 62, 63 డివిజన్లకు చెందిన మాదిగ ఐక్యవేదిక నాయకులు గురువారం వారి మద్దతు తెలిపారు. అనంతరం మాదిగ ఐక్యసంఘానికి గౌరవాధ్యక్షులుగా జాగృతిఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ దాస్యం విజయభాస్కర్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ వినయ్భాస్కర్ గెలుపు కొరకు మాదిగ ఐక్యవేదిక సంఘం సభ్యులు కలిసికట్టుగా ముందుకు వచ్చి పూర్తి మద్దతు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తాళ్ళ పద్మావతి కళాశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సోమిడి తాళ్ళ పద్మావతి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ వారి అధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో గురువారం కళాశాలలో రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి అతిథులుగా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్‌రెడ్డి, ట్రెజరర్ బొమ్మినేని పాపిరెడ్డి విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి.విజయ్‌చందర్ రెడ్డి మాట్లాడుతూ తల సేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం వి ద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ పక్షాన వారికి సర్టిఫికేట్ లనుఅందచేసి కళాశాల మేనేజిమెంట్‌కు పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ పద్మావతి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, సోమిడి డైరెక్టర్ తాళ్ళ వంశీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట



ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. కాజీపేట సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు, సిబ్బందితో అంగన్వాడీ కార్యకర్తలతో కలసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.బి.సాంబశివరావు స్వీప్ అవగాహన ర్యాలీని గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ నవంబర్ 30 వ తేదీన జరిగే శాసన సభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎండి. యాకూబ్‌పాషా, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ హిమబిందు పాల్గన్నారు.

అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి : ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రజలకు అభివద్ధి చేసే పార్టీనే ఆదరించి గెలిపించా లని ప్రజల మనిషి బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నారై సెల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుర్మాచలం పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎన్ఆర్ఐల సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ వివిధ రకాల ప్రచారాలు నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలనే తలంపుతో ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఓటు వేసేటువంటి ప్రతి ఒక్క ఓటరు గతంలో ఈ ప్రభుత్వం ఏం చేసింది, భవిష్యత్తులో ఏం చేస్తుంది అని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వరంగల్ పశ్చి మ నియోజకవర్గ నాయకులు దాస్యం వినయ్ భాస్కర్ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులుగా తమలో స్పూర్తి నింపాడన్నారు. తాను ఉద్యమం చేసిన విధానం చూస్తే మాలో ఉత్సాహం వచ్చేది అని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. నా లుగుసార్లు ఎమ్మెల్యేగా గెలి పించి బీఆర్ఎస్ సత్తా, తె లంగాణ సత్తాను చాటారని అన్నారు. ఈసారి కూడా భారీ మెజారిటీతో గెలిపిం చాలన్నారు. ఈ తొమ్మిదిన్న ర ఏళ్లకాలంలో పశ్చిమనియోజకవర్గంలో అభివద్ధి, సంక్షేమం ఎంతో జరిగిందన్నారు. సుమారు రూ.5వేల కోట్ల నిధులతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ హనుమకొండ నగరానికి చారిత్రాత్మక నేపథ్యం ఉందని, ఈ గడ్డమీద ఏం జరిగిందో అందరికీ తెలుసు అన్నారు.ఇక్కడున్నటువంటి ప్రజలు చైతన్య వంతులై ఉద్యమంలో ఎనలేని సేవ చేశారని అన్నారు. ఈ వరంగల్ మహానగరం ఒక ఐటీ హబ్ గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా, కల్చరల్ హబ్ ఇప్పటికే అభివద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం,అభివద్ధి జోడెద్దుల్లాగా ముందుకు సాగుతుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అయిందని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు.వినయ్ భాస్కర్ కు రాష్ట్రమంతట అభిమానులు ఉన్నారని, ప్రజలంతా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అన్ని రంగాలను విస్మరించిన ప్రతిపక్షాలకు ఓటు వేస్తే 50 ఏళ్ల అభివద్ధి వెనక పోతుందని అన్నారు. విజన్ లేని నాయకులు ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని,నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ను చూడాలని అన్నారు.

ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కడుదుల రత్నాకర్, ఎన్ఆర్ఐ సెల్ యూఎస్ఏ నాయకురాలు బిందులతలు మాట్లాడుతూ ఆడపడుచులకు అండదండగా ఉన్నటువంటి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని దేశంలోనే రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్‌లాంటి గొప్ప గొప్ప పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నటువంటి కెసిఆర్ ను మరొక్కసారి గెలిపించుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ నాయకులు కోరబోయిన విజయ్, నవీన్‌రెడ్డి, గొట్టిముక్కల సతీష్ రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, ప్రవీణ్ పంతులు, ఆకుల వినయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా : జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే శాయంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం గ్రామాల్లో ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం జిఎస్ఆర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శాయంపేట మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లానని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఇల్లు లేని



నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించలేదని మండిపడ్డారు. మండల కేంద్రానికి కనీసం అంబులెన్స్ సౌకర్యం కల్పించలేని అసమర్థులని, కుటుంబ సభ్యుల పదవుల కోసం కాపాడుకోవడానికి పార్టీ మారారని విమర్శించారు. రెండుసార్లు ఓటమిపాలైన ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నానని, నాకు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపిస్తే పాలేరులా పనిచేసి మీ సమస్యల పరిష్కారం దిశగా పయనించి మండల అభివద్ధికి కషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి చల్ల చక్రపాణి, నాయకులు పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిందం రవి, మారపల్లి బుజ్జన్న, దుబాసి కష్ణమూర్తి, డిజె నాగరాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, భాస్కర్, రాజు, వీరన్న, ఆదిరెడ్డి, మోర శీను,రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్, పూలే ఆశయ సాధనలో కేసీఆర్



నవతెలంగాణ-కాజీపేట

అంబేద్కర్ పూలే ఆశయ సాధనలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ మెజారిటీతో గెలిపించాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా అన్నారు. టీఎస్ ఎంఆర్‌పీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు ఫాతిమా నగర్ ప్రశాంత్‌నగర్‌లోని వర్ధన్నపేట నియో జకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆరురి రమేష్ కు మద్దతు తెలిపి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ కన్నా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా మాదిగ యువకుల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మవద్దన్నారు. వర్గీకరణ కోరకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి ప్రతినిధుల బందాన్ని పంపి మాదిగల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. వర్ధన్నపేట నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి ఆరురి రమేష్‌కు వారి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోరకు గత 28 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ బిజెపి ఓట్ల కోసం మాదిగలను వాడుకొని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల చిన్న స్వామి, జిల్లా అధికార ప్రతినిధి తాళ్ల పల్లి ప్రశాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేష్, కట్టెపోగుల ప్రశాంత్, జిల్లా ఉపాధ్య క్షులు జన్ను సంజీవ్, పొడిశెట్టి ప్రతాప్, జిల్లా కార్యదర్శి ఏడెల్లి జోసఫ్, తాళ్లపల్లి మధు, కాజీపేట మండల అధ్యక్షులు కొడవటి తిరుపతి, గిన్నారపు అనిల్ కుమార్, బస్కే సురేష్, జయరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ ద్వారా ఓటర్లలో చైతన్య కార్యక్రమాలు

నవతెలంగాణ-వరంగల్

పట్టణ ప్రాంత ఓటర్ల నమోదు శాతం పెంచడమే ధ్యేయంగా మెప్మా ఆధ్వర్యంలో గురువారం వరంగల్ (తూర్పు)106-నియోజక వర్గ పరిధి డివిజన్ల లోని శంభునిపేట, హరిజనవాడ, కాపువాడ, బిరన్నకుంట, స్లమ్ ప్రాంతాలలో ఓటరు చైతన్యం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. టిఎంసి రమేష్, సీవో రజితలు ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు ర్యాలీలు నిర్వహించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ ర్యాలీలో స్వయం స హాయక మహిళ బృందాల సభ్యురాళ్లతో పాటు స్థానిక మహిళలను, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించడం జరిగిం దని స్వీప్-2023 లో భాగం గా ఓటరు ప్రచార రథం లో ఉంచబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ల ద్వారా ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పాకాల గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్ వీరారెడ్డి అమరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన చాలామంది కులాలకు చెందిన సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాలకుర్తి నియోజక'వర్గం అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి నియోజకవర్గం గెలుపొందడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా



పరిషత్ ఫ్లోర్ లీడర్ నెమరు గమ్ముల ప్రవీణ్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజ కవర్గాలకు రెండో విడుత ర్యాండ మైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బ ందిని కేటాయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి హెచ్ శివ లింగయ్య తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల కార్యాల యంలో జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి రాజమణి, విష్ గుప్తా, పోలీస్ అబ్జర్వర్ సుజిత్ కుమార్, డిసిపి సీతారంలతో కలిసి ఈ కేటాయింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. కేటాయించిన సిబ్బందికి మూడు నియోజకవర్గాల్లో మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎసిపి దేవేందర్‌రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు, సిపిఓ ఇస్మాయిల్, ఎన్ఐసి జిల్లా సాంకేతిక విజ్ఞాన అధికారి కె.రాంప్రసాద్, ఈడిఎం దుర్గారావు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు

ఈవీఎంలపై ప్రాక్టికల్ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



తెలంగాణ శాసన సభ - 2023 ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజ కవర్గాలకు చెందిన సెక్టోరియల్ అధికారులకు, సంబంధిత ఎన్నికల సిబ్బందికి ఈవిఎం నిర్వహణపై గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్స్‌తో పవర్ పాయింట్, శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించలని, ఈవిఎంలపై సిబ్బంది పూర్తి అవగాహణ కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సహాయ జిల్లా ఎన్నికల అధికారి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్నికల నోడల్ అధికారి అనిల్ కుమార్, జిల్లా అధికారలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తెలంగాణకు రాహుల్‌గాంధీ..

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేడు తెలంగాణలో ప్రచారం నిర్వ హించనున్నారు. రోడ్‌షో లు, కార్నర్ మీ టింగ్‌లు, బహిరంగ సభల్లో పాల్గొ ననున్నారు. ఢీల్లి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు ఉదయం చేరుకుంటారు. శంషాబాద్ నుంచి ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో పినపాకకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు పినపాకలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. పినపాక నుంచి నర్సంపేటకు చేరుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు రోడ్‌షోకు హాజరవుతారని నర్సం పేట నుంచి రోడ్డు మార్గం ద్వారా వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల్లో పాదయాత్ర చేయ నున్నారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కార్నర్ మీటింగ్ తర్వాత రోడ్డు మార్గాన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌కు సాయంత్రం 6:30 గంటకు రాహుల్‌గాంధీ చేరుకుంటారని రాజేంద్రనగర్‌లో సమావేశం తర్వాత ఢిల్లికి తిరుగు పయనమవుతారనా తెలిపారు. వరంగల్‌లో పాల్గొని రాహుల్ పాదయాత్రలో మండలం నుండి ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ మద్దతుగా జంగాలకాలనీ వాసులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నె ల్లుట్ల గ్రామంలో గురు వారం జంగాలకాలనీ వా సులు వారి కోరిక మేరకు మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్ ఆధ్వర్యంలో కాం గ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని తెలుసుకొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కాలనీవాసుల్ని అభినందించారు వీరికి తమ మద్దతు ఉంటుందని ఎప్పుడు అండగా ఉంటామని వారు తెలిపారు వీరి ప్రసంగం మధ్యలోనే కాలనీవాసులు కల్పించుకొని వేరే పార్టీలో కొంతమంది వచ్చి బలవంతంగా కండువాలు కప్పి మమ్మల్ని ప్రలోభాలకు గురి చేస్తున్నారని వాపోయారు. ఏది ఏమైనా మేమంతా చేతి గుర్తుకే ఓటేస్తామని మాకు ఇళ్లను ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ చేసి ఇప్పటికి అదే ఇంట్లో ఉంటున్నామని వారంతా సంతోషం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, ఓబీసీ జిల్లా ఛైర్మన్ లోక్కుంట్ల, ప్రవీణ్, ముఖ్య నాయకులు యువ నాయకులు యునగందుల భాస్కర్, నరసింగ కిరణ్‌లు పాల్గొన్నారు.

యశస్వినిరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి





కాంగ్రెస్ లో చేరిన

బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, శాతాపురం గ్రామ సర్పంచ్ పసులాది సుశీల వెంక టేష్, చెన్నూరు గ్రామ ఉపసర్పంచ్ ఆకారపు ఉపేం దర్‌లు టీపీసీసీ అధ్యక్షుడు ఇనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మం డలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తీగారం గ్రామ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, వల్మిడి గ్రామ మాజీ సర్పంచ్ బీసు లలిత యాదగిరి, లక్ష్మీనారాయణ పురం గ్రామ మాజీ సర్పంచ్ గిలకత్తుల సుధాకర్ గౌడ్, 50 కుటుంబాలతో శాతాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, శ్రీనివాస్, కిషన్ నాయక్ తో పాటు 50 కుటు ంబాలు, మంచుప్పుల గ్రామానికి చెందిన బండపల్లి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, ఈర వెన్ను గ్రామానికి చెందిన ఎల్లస్వామి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, ముత్తారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు 50 మంది పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారి అందరికీ ఝాన్సీ రెడ్డి పార్టీ కండు వాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో యశ స్విని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అం డగా ఉంటా నని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన రాఘవ రావు, శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్ లు మాట్లా డుతూ ఈఎన్నికల్లో యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరు ప్పుల మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, పెద్ది కష్ణమూర్తి గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మహేందర్‌రెడ్డి, బిర్రు సోమేశ్వర్, కె.సోమన్న, పెనగొండ రమేష్, గారపాక ఎల్లయ్య, సుధాకర్, సలేంద్ర వెంకన్న యాదవ్, పసులాది యాకస్వామి తదితరులు ఉన్నారు.

కడియంకు డిపాజిట్ కూడా రానీయద్దు: స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మహిళ అభ్యర్థిని అవమానపరచడం ఎంత వరకు సమంజసమని, అతనికి డిపాజిట్ రాకుండా ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని స్టేషన్‌ఘన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం రఘు నాథపల్లి మండలం వెల్ది, అశ్వరావుపల్లి, కుసుంబాయి తండాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజ కవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలకు మాయమాటలు చెబుతూ మభ్యపెడుతున్న బీఆర్ఎస్ కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. శ్రీహరి గ్రామా ల్లో డబ్బు సంచులతో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిని ఇష్టారాజ్యంగా తిడుతున్నాడని అతనికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపవలసిన సమయం దగ్గర్లోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇప్పిస్తామని, 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. మంత్రిగా పని చేసినప్పుడు కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో 250 మంది దళిత యువకులను ఎన్‌కౌంటర్ చేపించిన చరిత్ర ఆయన దన్నారు. ఎన్‌కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరికి చరమగీతం



సమయం దగ్గరలోనే ఉందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, రమేష్ పటేల్ రవిగౌడ్ కోళ్ల, యువరాజు, యాదవరెడ్డి, కొమురెల్లి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా: ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి



బంగారు తెలంగాణగా మారుస్తానని అప్పులకుప్పగా

మార్చిన ఘనత కేసీఆర్‌ది: ఉద్యమ నేత విఠల్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామి డాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో గుడికుంట తండా, మంచప్పుల, చెన్నూరు గ్రామాల్లో గడపగడపకు కాం గ్రెస్-పల్లెపల్లెకు ఝాన్సమ్మ ప్రచార కార్యక్ర మంలో భాగంగా యశస్వినిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలు బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ విఠల్‌రావు యశస్వినిరెడ్డితో కలిసి మాట్లాడారు. అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలం గాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరుగ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. నిన్న సభలో కేసీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో సీఎం కేసీఆర్ దళితబంధు ఇస్తానని చెప్పి దళితులను మోసం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినాయకులు ఈఅసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకునేందుకు గిరిజనబంధు పేరుతో మరోసారి గిరిజనులను మోసం చేయాలని చూస్తు న్నాన్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని తొమ్మిది సంవత్సరాలు బిఆర్ ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, తనకు వచ్చే వేతనాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని యశస్వినీరెడ్డి తెలిపారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైని కుల్లాగా పని చేయాలని కోరారు. ఈప్రచార కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాస్ హరీష్‌గౌడ్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాలొ న్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెసుతోనే అభివద్ధి సాధ్యమని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీసర ముత్యంరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవడానికి భారీగా పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు ప్రభుత్వంలోకి రాగానే, ఇచ్చిన మాట ప్రకారం తప్పక అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఎనకాల వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు జూలకంటి శిరీష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చెవుల యాదగిరి, మండల నాయకులు బొందయ్య, మీదికొండ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరబోయిన శ్రీరాములు కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, గోవిందు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్ట్రాంగ్ రూమ్ భద్రత తో పాటు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నందున జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తో కలిసి జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్సందర్శించి పరిశీలించారు. ముందుగా స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఐ.డి.ఓ.సి. కి చేరుకున్న అధికారులు సెకండ్ ర్యాన్డమైజేషన్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ లకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సుబ్బారావు, ఎల్.డి.ఎమ్. సత్యనారాయణ మూర్తి, ఈ.డి.ఎం.ప్రశాంత్, ఐ.టి.టెక్నికల్ వినయ్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు: ఏపీఎం

నవతెలంగాణ-పెద్దవంగర

దళారులను రైతులు నమ్మి మోస పోవద్దని ఏపీఎం రమణా చారి సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో శ్రీవాణి గ్రామ ఐక్య సంఘం సహకారంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు రాకుండా సహకార సంఘం ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పద్మ, వీఓఏలు రఘుపతి, వసంత, మణెమ్మ మరియు గ్రామ సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సంగీత కళామందిరం ప్రారంభం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల, కళాశాల ఇనుగుర్తి లో ప్రిన్సిపాల్ బి.భాగ్యం ఆధ్వర్యంలో సంగీత గురువు "సంగీత కళా మందిరం" ను స్థానిక మండల తాసిల్దార్ తోట సూర్య నారాయణ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. తహాసీల్దార్ తోట సూర్యనారాయణ మాట్లాడుతూ మనుషులతో పాటు, ప్రకృతిని పరవశింప చేసి మానసిక ఆహ్లాదాన్ని కలిగించునది గానం. అట్టి సంగీత కళామతల్లి ఈబడిలో కొలువై ఉండడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.భాగ్యం, వైస్ ప్రిన్సిపల్ బి.వెంకయ్య,సంగీత గురువు ఎన్.స్వప్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గూడూరు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటర్ ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీ ల్దార్ ఎమ్. అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణిలు అన్నారు గురువారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులు వివిధ శాఖల ఉద్యోగులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు విజేతలైన వారికి ప్రోత్సా హక బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఐకెపి ఐసిడిఎస్ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తొర్రూరు మండల గౌరవ సలహా దారుడు కొత్త వెంకట్‌రెడ్డి సహ కారంతో గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ సిబ్బం దికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ ఎన్.కుమార్ హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పారిశుద్ధ్య పనుల్లో, గ్రామాల అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న విరికి వారి శ్రమను గుర్తించి దుప్పట్లు అందించడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో ప్రతిఒక్కరూ ముందుండాలని కోరారు. ఈకార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, ప్రతినిధులు రమాకాంత్, రాజేష్, సాయిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా కేంద్రాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-గార్ల

నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపిన వివ రాల ప్రకారం మండల పరి ధిలోని చిన్నకిష్టాపురం పంచా యతీ మంగలి తండాలో నాటు సారా తయారీ చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి 10 లీటర్ల గుడుంబా, 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటు సారా తయారీ చేస్తున్న నిందితుడు బానోత్ వీరన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. అక్రమంగా నాటు సారా తయారీ చేసినా, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న హెచ్చరించారు.

కొమ్మూరి గెలుపుకై నాయకుల ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు సర్వత్రా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో నెహ్రూ పార్క్, కురుమ వాడ, శివాలయం వీధిలో, పోలీస్‌స్టేషన్ ఏరియాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం ఆధ్వర్యంలో చేపట్టిన ఈప్రచార కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ హామీ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు.

షామీర్‌పేటలో..

జనగామ మండలం షామీర్‌పేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు సర్వల నర్సింగరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జినుకల రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి మహేందర్, తోట సిద్దులు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల విధులలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి: కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల విధులలో అధికారులు విస్తతంగా పర్యటించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిధులు అధిగమించి చేపడుతున్న ప్రచారంపై నిఘా పెట్టేందుకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, సి.విజిల్ యాప్ పనితీరు, ప్రచార సామాగ్రి పంపిణీ, వాహనాల చెకింగ్, మద్యం, గుడుంబా, గంజాయి అక్రమ తరలింపు, నగదు పంపిణీ వంటి పలు కార్యకలాపాలపై ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ లతో కలిసి సంబంధించిన అధికారులు తో జిల్లా ఎన్నికల అధికారి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో నిబంధనలను అతిక్రమించిన వారిని ఉపేక్షించరాదన్నారు. వాట్సాఫ్ గ్రూప్‌లో పంపించాలన్నారు. కేసులు బుక్ చేయించాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ లు పర్యటిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని, రోజు వారీ నివేదిక అందజేస్తూ అందుకు తగ్గ సాక్ష్యాధారాల వీడియో, ఫోటోలను పంపించాలన్నారు. 24/7గా ఏర్పాటు చేసిన బృందాలు పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు అత్యధికంగా వచ్చే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. రైల్వే, బస్‌స్టేషన్‌లపై దృష్టి పెట్టాలని, తనిఖీ చేయకుండా ఏ ఒక్క వాహనం వెళ్లరాదన్నారు. ర్యాలీలు సమావేశాల్లో ఏర్పాటు చేసే సామాగ్రి అంతా వీడియో తీయించాలని, తీసిన ప్రతి వీడియో అధికారులకు అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిణి నర్మద, 101-డోర్నకల్, 102-మహబూ బాబాద్ నియోజకవర్గ ఆర్వోలు నర్సింహారావు, అలివేలు జిల్లా నోడల్ అధికారులు, ఎస్సెస్ టి,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు గుర్తింపు కార్డు ఓటర్‌కే అందజేయాలి

ఓటరు గుర్తింపు కార్డులను సంబంధిత ఓటర్‌కే మాత్రమే అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. గురువారం ఐడీఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో(ఎపిక్) ఓటర్ ఫోటో గుర్తింపు కార్డుల పంపిణీ పై ఎన్ని కల విభాగం అధికారులు పోస్టల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్డర్ ఇచ్చిన కార్డుల ను ప్రింట్ అయ్యి వచ్చిన కార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకను 11,490 కార్డులు ఉన్నట్లు అధికా రులు వివరించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 54 వేల ఓటరు ఫోటో గుర్తింపు కార్డులను పంపిణీకై చర్యలు తీసుకున్నందున పోస్టల్ ద్వారా సంబంధిత ఓటర్‌కే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్డుల పంపిణీ తీరును తెలియజేస్తూ రోజు వారిగా ఎన్ని కార్డులు పంపిణీ అయ్యాయో నివేదిక అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈసమీక్ష సమావేశంలో ఎన్నికలసెక్షన్ తహసీల్దార్ పవన్ కుమార్ సిబ్బంది, రంజిత్, పోస్టల్ శాఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థల పరిశీలన

నవతెలంగాణ-మరిపెడ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ప్రజా ఆశీర్వాదసభ ఈనెల 21న మరిపెడలో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తెలిపారు. గురువారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కాకతీయ స్టేట్ ఏరియాలో బహిరంగ సభ ప్రాంగణం,హెలికాప్టర్ స్థలం, వాహనాలు పార్కింగ్, ప్రజలు కూర్చున్నందుకు తగిన ఏర్పాట్లను తొర్రూరు డీఎస్పి వెంకటేశ్వర్లు బాబు,



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, సీఐ ఎల్ రాజు, ఎస్సై పవన్ కుమార్‌లతో కలిసి సమీక్షించారు. లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు అధికార పార్టీ భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, జడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, మండల పార్టీ అధ్యక్షులు రామ సహాయం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వరరావు, 5వ వార్డు కౌన్సిలర్ పానుగోత్ సుజాత వెంకన్న , 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గెలుపుకై నాయకుల ప్రచారం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు కోసం నాయకులు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి పార్టీ శ్రేణులు కలిసి గడప గడపకు ప్రచారంలో భాగంగా గురువారం మండల కేం ద్రంలో ఓటర్ల కాళ్ళు మొక్కుతూ కాం గ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్య ర్థించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సింగపురం దయాకర్ , పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి రూ.24 వేలు ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-కొడకండ్ల

1990 -91 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రురాలు అంజలి భర్త అనారోగ్యంతో బాధప డుతుండగా తోటి స్నేహితులు ఆసు పత్రికి ఖర్చుల నిమిత్తం రూ.24 వేలు ఆర్థిక సహాయంగా అందించి మాన వత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో సోమన్న, సర్వర్, వెంకన్న, నీరజ, శోభ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కేంద్రంలో సాయుధ బలగాల కవాతు

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని వడ్డెకొ త్తపల్లి, బొమ్మకల్లు గ్రామాల్లోని ప్రధా న వీధుల్లో కేంద్ర బలగాల బృందం గురువారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ, ఎస్సై రాజులు మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీఓటు హక్కును మీరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి, మీకెలాంటి భంగం కలగకుండా మీకు అందుబాటులో పోలీస్ సిబ్బంది ఉంటుం దన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, పోలీసులు పాల్గొ న్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్


నవతెలంగాణ-బయ్యారం



ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యం పరచడానికే పోలీసుల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ బాబురావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఉప్పలపాడు, లక్ష్మీనర సింహాపురం, గొల్లగూడెం, వెంకట్రాంపురం గ్రామంలో సెంట్రల్ ఆర్మడు పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీస్ బలగాలను, ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, మద్యం ,డబ్బు అక్రమ రవాణాను అరికట్టడానికి గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని గోపాలగిరి గ్రామంలో తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గోపాలగిరి గ్రామానికి చెందిన కల్లు గీతకార్మికుడు ఎనమాల వెంకటపతి రోజు మాదిరిగానే ఉదయం తన వృత్తిలో భాగంగా తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ఒక్కసారిగా ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోయాడు. ఆ కార్మికుడికి నడుము విరుగగా, కాలు, చేతులు విరిగినట్లు తెలిపారు. మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఖమ్మం లోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని స్థానిక కల్లుగీత కార్మికులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కేశెట్టి ప్రకాష్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కేశెట్టి ప్రకాష్ భూపాలపలి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ.. మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పదవి కోసం తప్ప మరే ఏ ఆలోచన లేని అతని అహంకారపూరిత మాటలకు అందులో ఇమడలేక సౌమ్యుడైన గండ్ర రమణన్నను గెలిపిచుకొనేందుకు మళ్లీ తన సొంత గూటికి చేరినట్లు ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు గండు శ్రీధర్, పాలకుర్తి సుభాష్, పోతుల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో 'కుసుమ జగదీష్' కుటుంబం

టీఎస్ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -ములుగు

దివంగత జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కుటుంబం టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డితో కలిసి గురువారం మల్లంపల్లి గ్రామంలో కుసుమ జగదీష్ కుమారుడు సత్య, జగదీష్ భార్య రమ్య మల్లంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొన్ని నెలల క్రితం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. ములుగు ఎన్నికల ఇన్‌చార్జి సతీష్ రెడ్డి మల్లంపల్లిలో ప్రచారం ప్రారంభించగానే దివంగత కుసుమ జగదీష్ సతీమణి భావోద్వేగానికి లోనైంది. వెంటనే ఆమెను కుటుంబ సభ్యులతో పాటు సతీష్ రెడ్డి ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మల్లంపల్లి అంటే జగదీష్ కు ఎంతో ప్రాణం అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆశీర్వదించి పంపిన ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తన భర్త జగదీష్ కోరిక మేరకు మల్లంపల్లిని మండలంగా కేసీఆర్ ప్రకటించారని, నాగజ్యోతి ని గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కారెక్కిన వళ్లెంకుంట మాజీ సర్పంచ్

- **ఆహ్వానించిన మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట**

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఐత తిరుపతిరెడ్డి తోపాటు పలువురు గురువారం కారెక్కారు. వారిని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ మేనిఫెస్టో, మంథని నియోజకవర్గంలో పుట్ట మదుకర్ చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షణీయులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి,పీఎసిఎస్ చైర్మన్ రామారావు,యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, సర్పంచ్ శనిగరపు రమేష్, సిద్ది లింగమూర్తి, వరద సభ్యుడు రమేశ్, తాజాద్దీన్, కో ఆప్షన్ ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన 'ఎండీ అక్బర్ ఖాన్'

- **పార్టీలోకి స్వాగతించిన పుట్ట మధు**

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నాయకులు యండి అక్బర్ ఖాన్ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో భరాస



ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్బర్ ఖాన్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు జుబేర్, రహీమ్, మోహీన్, సుమేర్, ఫసి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.. మహాదేవపూర్ మైనార్టీ ముస్లీం సోదరులు చైతన్యవంతులనీ, మైనార్టీలతో మొదలైన ఓటు విప్లవం నియోజకవర్గమంతా వ్యాపించిందన్నారు. ఇగ గెలువడం ఖాయం అనిపిస్తుందని పుట్ట మధు అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, పార్టీ మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజీద్ అలీ, పార్టీ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, మైనార్టీ సెల్ యూత్ మండల అధ్యక్షులు ఇస్తియాక్,నాయకులు ఖమర్, సలీం బేగ్, ఫర్వేజ్, ఆలం, ఇమ్రాన్ ఖాన్, ఖదీర్, ముషీర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీధర్‌బాబు

- **ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు**

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు దుద్దిళ్లకు బ్రహ్మరథం పడుతూ పూలవర్షంతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ముఖ్యంగా మహిళల మంగల హారతులతో స్వాగతం పలుకుతున్నారు. యువత బైక్ ర్యాలీలతో సుస్వాగతం పలుకుతున్నారు. ఇక శ్రీధర్ బాబు విజయం తథ్యమే కానీ భారీ మెజార్టీ కోసమే తమ తపనని యువత, అభిమానులు పరితపిస్తున్నారు. పల్లెల్లో దుద్దిళ్ల ప్రచారనికి ఎక్కడికెళ్లినా జై కాంగ్రెస్ జై శ్రీధర్ బాబు నినాదాలతో హొరెత్తిస్తున్నారు. గురువారం కమాన్‌పూర్, సిద్దిపల్లే, జూలపల్లి, గుండారం గ్రామల్లో ఎన్నికల ప్రచారం చేసి



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలందరికీ వివరించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివద్ధే కాంగ్రెస్ ధ్యేయమని దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కార్నర్ మీటింగుల్లో ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలు, రైతులు, కూలీలు, విద్యార్థులు, కౌలురైతులు తదితరులకు ఆరు గ్యారెంటీలతో పాటు పలు డిక్లరేషన్లను అమలు చేయడం జరుగుతుందని హామీనిచ్చారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- **ఎమ్మెల్యే సీతక్క కోడలు కుసుమాంజలి సూర్య**

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండని ఎమ్మెల్యే సీతక్క కోడలు కుసుమాంజలి సూర్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ములుగు నియోజకవర్గం గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సువర్ణ పాక సరోజన జగ్గారావు, జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈసం రమ సురేష్, ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గం గంగారం మండలం పుట్టాలభూపతి గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సీతక్క ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీతక్క కోడలు కుసుమాంజలి తెలిపారు. కష్టం వచ్చిన కరోనా వచ్చిన కన్నీళ్లు వచ్చిన మీకు అండగా ఉన్నది సీతక్క అన్నారు. ఓట్లు రాగానే వచ్చి మాయ మాటలు చెప్పి ఓట్లు దండు కావాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకులను నమ్మి మరోమారు



మోసపోవద్దు అన్నారు. గడిచిన 10 యేండ్ల కెసిఆర్ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ హామీలు అమలు చేస్తామని అన్నారు. నియంత పాలనను అంతమొందించి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లావణ్య వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య, మడగూడెం సర్పంచు చుంచ వెంకటలక్ష్మి మహేందర్, మహిళ మండల అధ్యక్షులు ఈసం నర్సక్క, యూత్ మండల అధ్యక్షులు ముడిగా విజయ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి ఈసం అశోక్, మండల ప్రధాన కార్యదర్శి సొలం బాబు, మోకాళ్ళ శ్రీను, మండల నాయకులు భద్రయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలి : శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి యూత్ కార్యకర్త ఒక సైనికుడులా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కషి చేయాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశానికి శ్రీనుబాబు హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీకి ముఖ్య విభాగమని,తెలంగాణ రాష్ట్రన్ని సోనియా ఇచ్చారని, అసెంబ్లీలో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టిన ఘనత మంథని ముద్దుబిడ్డ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుదేన్నారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని కేసీఆర్



ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 6నెలల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతి గడప గడపకు తీసుకపోవడంలో యువజన కాంగ్రెస్ ముఖ్యపాత్ర పోషించాలని పేర్కొన్నారు. అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనేని వచ్చిన వెంటనే యువకులకు పెద్దపీట వేస్తుందన్నారు.

లక్ష్మారెడ్డి మృతి పట్ల కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో గురువారం రాత్రి మండల రైతు సమన్వయ సమితి బండం లక్ష్మారెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల నేతృత్వంలో సంతాపంగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు రాళ్ళబండి బక్కయ్య, బూత్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి సాగర్, నాయకులు ఇమ్మడిశెట్టి రాజేందర్,గాడిపెల్లి మల్లేష్, కృష్ణకుమార్, తిరుపతి, శేఖర్ ,దుర్గయ్య, రవి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పుట్టను విజయం వరించాలి

- **వనదేవతలకు మొక్కులు చెల్లించిన శైలజ**

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను విజయం వరించాలని మధుకర్ సతీమణి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజా గురువారం



గుండారం సమ్మక్క,సారాలమ్మ వన దేవతలకు మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ కావాలని ఆకాంక్షించారు. మధన్న గెలుపుకోసం గ్రామస్తుల కోరిక మేరకు ఆమె ఎత్తు బంగారంతో పాటు అమ్మవారికి చీరలు, ఓడి బియ్యం సమర్పించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, పుట్ట మదూకర్ ఎమ్మెల్యేగా గెలిచి మంథనికి వెలుగులు ప్రసాదించాలన్నారు.

తాడిచెర్లలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు, డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,



భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని, సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజల్లోకి విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం పలు శుభకార్యాలయాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు,ఇప్ప మొండయ్య, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు బిర్నేని బాణమ్మ,కొలుగురి స్వప్న,పులిగంటిశారదా, ఉప సర్పంచ్ చెంద్రయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, బొబ్బిలి రాజు గౌడ్, మేనం శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, రామిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి 50మంది

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీలోకి భారీ సంఖ్యలో మైనారిటీ మహిళలు చేరారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు హామీలు గురించి వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే నని,బీఆర్ఎస్ కి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని అన్నారు. పార్లమెంట్‌లొ బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి బిల్ కి బీఆర్ఎస్ పార్టీ సమర్ధించిందని తెలిపారు, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కట్టుబడి ఉంటుందని అన్నారు. మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల నాయకుల ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి ప్రచారంలో గురువరాం మహాదేవపూర్ మండల నాయకులు పాల్గొన్నారు. మలహార్‌రావ్ మండలం తాడిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను గడప గడపకు వివరించారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబుతో కలిసి నాయకులు వివరించారు. జిల్లా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి, జెడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ ,మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి ,సీనియర్ నాయకులు నెన్నెల గట్టయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొల్లం సంతు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల నివారణ ర్యాలీ...

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఎన్సీసి విద్యార్థులతో ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల నివారణ ర్యాలీ గురువారం నిర్వహించారు. గ్రామంలో వీధుల వెంట ర్యాలీగా వెళ్లి పొగాకు దాని ఉత్పత్తులైన సిగరెట్టు, బీడీ,అంబర్ లాంటి వాటిని వాడకూడదని దానివల్ల శ్వాసకోశ, క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయంటూ అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు వంద మీటర్ల దూరంలో పొగాకు ఉత్పత్తులు గాని ధూమపానం, బహిరంగ ప్రాంతాలలో పొగ తాగడం నేరమని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్ సదానందం,వీరయ్య,ఉమారాణి, రవీందర్ రాణి, శ్రీధర్ స్వామి, మధుసూదన్, రవి ప్రసాద్, సీఆర్పీ వసంత, మదు, పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వాడుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ-మల్హార్‌రావు



ప్రజలు ప్రలోభాలకు గురికావొద్దని స్వేచ్ఛగా ఓటుహక్కు వాడుకో వాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ప్రజలకు కొయ్యూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఎలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఏదైనా గొడవలు జరిగితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు, కొయ్యూరు ఎస్సై నరేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికావొద్దు : డీఎస్పీ

నవతెలంగాణ-రేగొండ

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి డిఎస్పి పి రాములు అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో పాటు, సిఆర్పిఎఫ్, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులను డీఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేలా ప్రచారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. సి విజిల్, 100, 1950 ద్వారా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను చేయవచ్చు అన్నారు. ఎన్నికల్లో ఎవరు డబ్బులు పంపించిన ఫిర్యాదు అందితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సైలు శ్రీధర్, సాంబమూర్తి, రమేష్, సుధాకర్, పోలిస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మల్హార్‌రావు

ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా,నిర్భయంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల ఎన్నికల అధికారి కోరారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని తాడిచెర్ల, మల్లారం, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు.ఓటు వినియోగంపై మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. ప్రస్తుతం జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వారు కుటుంబ సభ్యులతోపాటు చుట్టుపక్కల వారిని ఓటును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పను అందుకున్న కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి ఓటర్కు పోలింగ్ స్లిప్పులను అందజేస్తున్నారు ఇందులోభాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని 136 పోలింగ్ కేంద్రం పరిధి ఓటరు సమాచార స్లిప్‌ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓ సుభద్ర, సూపర్‌వైజర్ తిరుపతి ద్వారా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి తన ఓటర్ స్లిప్పును స్వీకరించారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి : డీపీఓ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రతి గ్రామ పంచాయతీ పరిధి ఇండ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు నూటికి నూరుశాతం పన్నులు వసూలు చేయాలని డీపీఓ వెంకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఆరు మండలాల పంచాయతీ కార్యదర్శులతో డీపీఓ వెంకయ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పనులు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న తాగునీటి సమస్య, వీధిలైట్లు, ఇంకుడు గుంతలు పనులు చేపట్టాలన్నారు. ఈ పంచాయతీలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అప్‌డేట్ చేయాలన్నారు. డీఎల్పీఓ నాగపూరి స్వరూప, శ్రీకాంత్, హన్మంతరావు, రామకష్ణ, ఎంపీడీఓ కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు సహకరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అభ్యర్థులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. గురువారం రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా భూపాల్ పల్లిలో పోటీ చేసే అభ్యర్థులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడుతూ... భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మొత్తం 23 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారని, రెండు బ్యాలెట్ యూనిట్ల వినియోగిస్తామని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల ను కట్టుదిట్టంగా కేటాయించిన రిజిస్టార్లలో నమోదు చేయాలని, వీటిని ఎన్నికల పరిశీలకులు పరిశీలిస్తారని, నవంబర్ 21 నుంచి నవంబర్ 23వరకు జిల్లాలో ఎన్నికల పరిశీలకులు పర్యటించి అభ్యర్థుల ఎన్నికల వివరాలు పరిశీలించినట్టు అన్నారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల ఖర్చులు పరిశీలిస్తున్నట్టు తెలిపారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధి 317 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్ల వివరాలను త్వరితగతిన అందించాలని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని అన్నారు. పోలింగ్ ఏజెంట్లు ఉదయం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 6



గంటలకు మాక్ పోలింగ్ ఉంటుందన్నారు. కౌంటింగ్ కోసం సైతం టేబుల్ కి ఒక్కరు చొప్పున డిసెంబర్ ఒకటి వరకు కౌంటింగ్ ఏజెంట్ వివరాలు అందించాలని అన్నారు. ఎన్నికల ప్రచారం కోసం ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. జనరల్, పోలీస్, ఎక్స్పెండిచర్ ఆబ్జర్వర్లు అభయ్ నందన్ అంబస్థ, అమిత్ కుమార్ కౌశిక్ రాయి, ఆర్డీఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు సహకారం అందించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

సజావుగా ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అభ్యర్థులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశం మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు అంజన్ చక్రబోర్తి, ఎన్నికల వ్యఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్య పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి గౌస్ ఆలం, రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలసి పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నామి నేషన్ల ఉపసంహరణ తర్వాత మొత్తం 11 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారని, ఒక బ్యాలెట్ యూనిట్ల వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను కట్టు దిట్టంగా కేటాయించిన రిజిస్టార్లలో నమోదు చేయాలని, వీటిని ఎన్నికల పరిశీలకులు పరిశీలిస్తారని అన్నారు. నవంబర్ 21 నుంచి 23 వరకు జిల్లాలో ఎన్నికల పరిశీల కులు పర్యటించి అభ్యర్థుల ఎన్నికల వివరాలు పరిశీలిస్తామన్నారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల ఖర్చులు



పరిశీలిస్తారని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్ల వివరాలను త్వరి తగతిన అందించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయ వచ్చని అన్నారు. ములుగు నియోజకవర్గ ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులు 8500275774,8500275692, 8712670126లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలను పోలీసుల సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా గురువారం పలిమెల మండలంలోని నీలంప్లలి, దమ్మూరు గ్రామాలను కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి, మహదేవ్‌పూర్ సిఐ కిరణ్ పలిమెల ఎస్సై తమాషారెడ్డి సందర్శించారు. ఆయా గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను, గోదావరి తీర ప్రాంతం కావడంతో నీలంపల్లి, దమ్మూరూ ఫెర్రీ పాయింట్స్‌ను తనిఖీ చేశారు. గోదావరిలో చేపలు పట్టే వారితో మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని అన్నారు. కొత్త వారి సమాచారం పోలీస్ వారికి అందించాలని సూచించారు. నీలంపల్లి గ్రామంలో గ్రామస్థులతో మాట్లాడుతూ అందరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాన్నారు. మావోయిస్టులకు సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం నేరం అన్నారు.

వ్యక్తికి రూ.10,000 జరిమానా

నవతెలంగాణ-గోవిందరావుపేట

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10వేల జరిమానా విధించిన సంఘటన మండలంలో జరిగింది. గురువారం పస్రా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ కథనం ప్రకారం... ఈనెల 9న సిబ్బందితో కలిసి పస్రా గ్రామంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈక్రమంలో చుక్క సాయిరాం అనే వ్యక్తి పద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా గౌరవ జడ్జి డి రామ్మోహన్ రెడ్డి జరిమానా విధించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు.

108 వాహనాన్ని తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్‌ని గురువారం 108 102 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తనిఖీ చేశారు. అందులో ఉన్న అన్ని మెడికల్ ఇంక్యుమెంట్స్ మెడికల్ స్టాక్‌ని వాట పనితీరును, ఎక్స్పైరీ డేట్ చెక్ చేశారు. వెహికల్ కండిషన్ ఇప్పుడున్న అత్యాధునిక టెక్నాలజీ గురించి 108 సిబ్బందికి వివరించారు. 108 సిబ్బంది ఈ ఎం టీ రమేష్ పైలట్ విజయ్ అప్రమత్తంగా విధులు చేపట్టాలని సూచించారు.

మోసపోతే గోసపడతారు : గండ్ర జ్యోతి

నవతెలంగాణ-రేగొండ



కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానలు నమ్మి ప్రజలు మోసపోతే గోసపడతారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని బాగిర్తి పేట, దుంపిల్లపల్లి, పెద్దంపల్లి, జూబ్లీ నగర్, రామన్నగూడెం తండ, నారాయణ పురం గ్రామాలలో వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. గండ్ర జ్యోతి హాజరై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బొట్టు పెట్టి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో గండ్ర జ్యోతి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన బిఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువచ్చిన మేనిఫెస్టోను ప్రజలు చర్చించుకో వాలని అన్నారు. భూపాలపల్లిలో వైద్య కళాశాలను, వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశా మని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. నియో జకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గండ్ర వెంకట రమణారెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రహీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమణారెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, గండ్ర యువసేన మండల అధ్యక్షులు గంజి రజనీకాంత్, సర్పంచులు బొక్క భాస్కర్, పసుల ప్రియాంక రత్నాకర్, జంగేటి నరేష్, విజయ్, ఎంపిటిసిలు కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ - ములుగు

మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ గడపగడప కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ బిక్షపతి,



పల్లె జయపాల్ రెడ్డి, ఎర్రబాటి పాపారావు, ఖైరి మొగిలి, మొడెం మొగిలి, తప్పట్ల రాజు, మొగిలి, ఎస్క బిక్షపతి, చదువు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి బొట్టు'తో ఎంపీపీ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపుకై మహిళలతో ఇంటింట బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంను అభివృద్ధి చేశారని, నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధి పొందని ఇల్లు లేదని, నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కోటేశ్వర్ నల్లతీగల రవి వీరాచారి మోహన్ తదితర మహిళలు, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి ఏబీఎస్ఎఫ్ మద్దతు



నవతెలంగాణ-శాయంపేట

అంబేద్కర్ ఆశయసాధనకుబీఎస్పి ముందంజలో ఉందని, అందుకే ఏబీఎస్ఎఫ్ పూర్తి మద్దతు బిఎస్పీకి అందిస్తున్నామని ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ తెలిపారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తూర్పాటి రాజకుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ కలలు కన్న బహుజన రాజ్యం రావాలంటే బిఎస్పికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూపాలపల్లి అభ్యర్థి గజ్జి జితేందర్ యాదవ్‌కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బిఎస్పి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం, అణగారిన ప్రజలకు అందుబాటులో వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అభివర్ధన్, చరణ్, వినయ్, అరుణ్, రాజేష్, రజిని, సునీల్, మనోజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి : ఆకునూరి



నవతెలంగాణ-నెక్కొండ

ఓటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దఢంగా నిలబడాలని, జరగబోయే ఎన్నికలలో బీఆర్ఎస్, బిజెపిలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య యాత్రను రాష్ట్రవ్యాప్తంగా జరుగు బస్సు జాతలో భాగంగా గురువారం రాత్రి నెక్కొండలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆధికారి ఆకునూరి మురళీ, హైకోర్టు జడ్జిజస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్, బిజెపిపైకి విరుద్ధ శక్తులుగా నటిస్తున్నా రెండుపార్టీల మధ్య పరస్పరం మూడోసారి అధికారం కొరకు బలమైన బంధం ఉందని, తెలంగాణలో భారీ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై విచారించకుండా, పైగా ఆ ప్రాజెక్టులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కీర్తించింది. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు పార్లమెంట్లో టీఆర్ఎస్ మద్దతు ఇస్తోందన్నారు. తెలంగాణలో సుపరిపాలన అదశ్యమైంది. తెలంగాణలో దుర్మార్గపు పరిపాలన సాగుతున్నది. కేంద్రంలోని మోడీ బిజెపి ఫాసిస్ట్ నియంత విధానాలను, బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ, ఆధునిక, రాచరిక, అవినీతి పరిపాలనను తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా తిరస్కరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దఢంగా నిలబడాలని, జరగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపిలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వినయకరెడ్డీ, హన్మేష్, పద్మజ, శంకర్, మొడెం మల్లేశ్, ఇర్ల పైడి, స్వరుప, నిర్మల, సంధ్య, సౌజన్య, రాములు, గౌస్, మోడెమ్ శ్రీలత, ఇరెల్లీ రాం చందర్, కొత్తపేల్లి రవి, నర్సింహారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

70వ అఖిల భారత సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని కాకతీయ సహకార శిక్షణ సంస్థ కార్యాలయంలో 70వ అఖిల భారత సహకార వార్సోవాల్లో భాగంగా సహకార శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యాకుబ్ నాయక్‌ను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా మర్యాదపూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛము అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజయ్య, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

రూపురేఖలు మార్చిన ఘనత చల్లాదే

నవతెలంగాణ-గీసుకొండ

ధర్మారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నుంచి పలు అభివద్ధి పనులు చేసి పరకాల నియోజక వర్గాన్ని అభివద్ధి చేసిన ఘనత చల్ల ధర్మారెడ్డికే దక్కుతుంది అని దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్ అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోట ప్రమోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే భూకబ్జాలు కుంభకోణాలు ఆత్మహత్యలు అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించవద్దని అన్నారు, పరకాల అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డిపై సత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ప్రతిపక్ష పార్టీలపై మండిపడ్డారు, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని కేసీఆర్ ప్రభుత్వాన్ని కొని ఆడారు.

కాంగ్రెస్, బిజెపి పార్టీలకు పరకాలలో డిపాజిట్లు రావని ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రేవూరి నర్సంపేటలో మూడుసార్లు గెలిచి నర్సంపేటను అభివద్ధి చేసింది ఏమీ లేదని తన స్వలాభం కోసం రాజకీయాల్లో రంగులు మార్చుకుంటూ తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యూత్ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుమతిరెడ్డిలో అభిజ్ఞాన్ 2.0 వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐట్రిపుల్‌ఈ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ అభిజ్ఞాన్ 2.0 వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వారికి భవిష్యత్తులో ప్రాంగణ నియామకానికి కావాల్సిన నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థినీలు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో గొప్పగా రాణించాలన్నారు. మొదటి రోజు గురువారం సదస్సులో ఐట్రిపుల్‌ఈ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ అక్టివిస్ట్ నీరటి మహేష్ సైబర్ సెక్యూరిటీ అంశంపై, ఐటీ కన్సల్టేషన్ టీమ్ లీడర్ సంకటి మంగేశ్వరి రెవల్యూషనైజింగ్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ విత్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐట్రిపుల్‌ఈ స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైజర్ మూలరాము తోపాటు వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఇ.సుదర్శన్, డాక్టర్ కె.మహేందర్, డాక్టర్ ఎన్.శ్రీవాణి, ఏవో వేణుగోపాలస్వామి, విద్యార్థి కో-ఆర్డినేటర్స్ నేహ, జోష్ణవి, వర్షిత, శివప్రియ, లక్ష్మీ అక్షయ, నిఖిత, తన్వి, శ్రీవల్లి, శివాణి తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతీయ తపాలాశాఖ ద్వారా అందించబడే వివిధ రకాల స్కీములను ప్రజలందరూ వినియోగించుకోవాలని హసన్‌పర్తి సబ్ పోస్ట్ మాస్టర్ ఎస్.బంగారునాయుడు ప్రజలను కోరారు. గురువారము హసన్‌పర్తి మండల కేంద్రంలో బంగారునాయుడు అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (డీసీడీపీ)లో ఆయన మాట్లాడారు. మహిళలకు, చిన్నపిల్లలకు, అన్ని వర్గాల పౌరులకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు, బీమా పథకాలు, ఐపీపీబీ బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజల వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీతారెడి, హసన్‌పర్తి ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల హెచ్ఎంలు సుమాదేవి, విజయలక్ష్మి, మెయిల్ ఓవర్ సియర్స్ ఎం.శ్రీనివాస్, ఎస్.విజయరామరాజు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, గ్రామ ప్రజలు, పోస్టల్ ఖాతాదారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మోసపోయి గోసపడతాం



నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ కు ఓటేస్తే మోస పోయి గోస పాడుతామని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ వ్యవస్థాపకులు, టీఎస్ఎఫ్డీసీ చైర్మన్ అనిల్ కుర్మాచలం అన్నారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా తీర్చిదిద్దబడిందన్నారు. 24 గంటల కరెంట్ సరఫరా, సాగు నీటి ప్రాజెక్టులతో తెలంగాణ సస్యశ్యామలం మైందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు, రైతులకు భరోసాగా నిలిచాడన్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటు న్నారని, 60 ఏళ్ల కాంగ్రెస్, 15 ఏళ్ల తెలుగు దేశం పాలనలో తెలంగాణ అన్నిరంగాల్లో వెనుకపడిందన్నారు. తెలంగాణ ఆకాంక్షతో పుట్టిన ఉద్యమంలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్ఆర్ ఐలు పాలు పంచుకున్నారని తెలిపారు. పుట్టిన గడ్డ బాగుండాలనే కాంక్షతో బీఆర్ఎస్‌ను గెలిపించాలని తమ అభిమతమన్నారు. కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే ఇక మరో 20 యేండ్లు వెనక్కిపోక తప్పదన్నారు. కాంగ్రెస్ మూడు గంటల కరెంటు, బీజేపీ మతోన్మాదం అంటుందని, అభివృద్ధిలో ముందుంజలో నిలిచిన తెలంగాణ రాష్ట్రంపై కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని తెలంగాణ సమాజం చేధించాలన్నారు. ఖండంతరాలు దాటినా మేము తెలంగాణ ప్రాంత బిడ్డలమని, ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే ఏకైక నాయకత్వం కేసీఆర్ తోనే సాధ్యమౌతుందన్నారు.

ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ పరిపాలన అందించారని ఫలితంగా దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందన్నారు. ఉద్యమంలో జీవితాన్నే త్యాగంచేసిన గొప్ప వ్యక్తి,ఎన్నో పోరాటాల్లో పాలుపంచుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అతను ఎన్నికైన ఐదేళ్ళలోనే నర్సంపేట దశ దిశను మార్చారు.ఈ ఐదేండ్లలో విద్య, వైద్యం, సాగునీటి రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించడంలో పెద్దిసుదర్శన్ రెడ్డి కృషి అభినందనీయమన్నారు. విజన్ ఉన్న నాయకుడిని ప్రజలు ఆశీర్వాదించాలని నర్సంపేట అభివృద్ధి మరింత ముందుకు సాగడానికి పెద్ది సుదర్శన్ రెడ్డికి మరోమారు భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. నర్సంపేటలో పెద్దిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.

ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ అడ్వైజర్ తన్నీరు మహేష్, ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎన్నారై బీఆర్ఎస్ యూఎస్ఏ పిన్న భాస్కర్, బిందులత, ఎన్నారై బీఆర్ఎస్ యూకే కడుదుల రత్నాకర్, గొట్టెముక్కుల సతీష్ రెడ్డి, మదు యాదవ్, శానబోయిన రాజ్‌కుమార్, బీఆర్ఎస్ ఆస్ట్రేలియా కొరబోయిన విజయ్, సాంబరాజు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కారుకు ఎదురు లేదు... అరూరికి తిరుగులేదు

- **రెండవ వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి**

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలో కారుకు ఎదురులేదు రమేష్ అన్నకు తిరుగులేదు లక్ష మెజారిటీతో గెలవడం ఖాయమని వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ డివిజన్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి అన్నారు. గురువారం రెండవ డివిజన్లో సమన్వయ కమిటీ సభ్యులు సిలువేరు కుమారస్వామి యాదవ్ తో కలిసి డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారం చేపట్టిన నాటి నుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే వర్ధన్నపేటలో ఆరూరి రమేష్ అన్న రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జి మార్త సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు రఫీ, నాయకులు తోటకూరి శ్రీధర్ గడ్డం సంతోష్ మరిప్పుడు గల ప్రసాద్ శ్రీనాథ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



12వ డివిజన్‌లో...

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో 12వ వార్డు కేంద్రంలో కౌన్సిలర్ పూజారి సుజాత-రఘు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గం అభివద్ధి ప్రదాత మన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌అన్న గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది .ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి తెలంగాణ ప్రజానీకానికి ఎన్నో రకాలుగా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ముందున్న తరుణంలో మన యువతకు ఎన్నో విధాలుగా ఉద్యోగాలు అవకాశాలను కనిపిస్తూ రైతులకు ఉచిత కరెంటు గాని రైతుబంధు గాని ఒంటరి మహిళలకు పింఛన్ల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినటువంటి కేసీఆర్ గారి ప్రభుత్వం మళ్ళీ రావాలని కోరుతూ మన నియోజకవర్గాన్ని అభివద్ధి బాటలో ఉంచాలని కోరుతూ ఆరూరి రమేష్‌ని అధిక మెజారిటీతో గెలిపించి మనందరం తోడు ఉంటామని తెలియజేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులి. శ్రీనివాస్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్. అబ్దుల్ ఆజీమ్. 12వ వార్డు అధ్యక్షులు నక్క రాజు. చిదురాల ఎల్ల గౌడ్, 100ఇంచార్జు ఎండి జలీల్, గుండె రవికుమార్, విలాసారపు వెంకట్, నారేలి లక్ష్మణ్, బొల్లికుంట వెంకటయ్య, వల్లెపు బాలయ్య, మొహమ్మద్ గౌస్. కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు జామా పున్నం చందర్, కుక్కల రాకేష్, బోనాల హరీష్, గూబ శంకర్, భూమా రంజిత్, జామా రాకేష్ వర్మ, బైరి నరసింహులు, కుక్కల సారంగపాణి, ఎండి ఖలీల్, సోమచంద్రయ్య, గుండె రంజిత్ కుమార్ పాల్గొని ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఆయిల్ ఫామ్ కొమ్ము పురుగు నివారణపై రైతుల క్షేత్ర సందర్శన



నవతెలంగాణ-శాయంపేట

ఆయిల్ ఫామ్ కొమ్ము పురుగు నివారణ పైరైతులకు అవగాహన కల్పించిన విదేశీ మండలంలోని మాందారిపేట గ్రామ శివారులోని కానిగంటి సదానందం వ్యవసాయ భూమిలో ఉన్నటువంటి ఆయిల్ ఫామ్ తోటను గురువారం విదేశీ సైంటిస్టులు సందర్శించి పరిశీలించారు. నీకోలాస్ (మలేషియా), డాక్టర్ లారెన్స్ (ఫ్రాన్స్), విజయన్(ఇండోనేషియా) కు చెందిన శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయిల్ ఫామ్ రైతులతో మాట్లాడుతూ కొమ్ము పురుగు నివారణపై అవగాహన కల్పించారు. వచ్చే తెగుళ్ళ, పెంపకంపై నివారణ ఎలా చేపట్టాలో తెలియచేస్తూ మెటరైజంఅనే మందులను వాడాలని అన్నారు. ఒక ఎకరానికి 5 కిలోల చొప్పున బయో కంజ్యూన్ కంపెనీ నుంచి తెప్పించి వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైజర్ రంగనాయకులు, జీఎం సతీష్ నారాయన్, నర్సరీ అసిస్టెంట్ మేనేజర్ చాణక్య, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, రైతులు కేతిపల్లి ఆదిరెడ్డి,పోతు రవీందర్ రెడ్డి,పున్నం మల్లారెడ్డి, దుంపల మహేందర్ రెడ్డి, మొట్ల కిషన్, మాడబుచ్చిరెడ్డి, వాసుదేవరెడ్డి, కానిగంటి రేణుక పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ ఎంపీటీసీ రమేష్ రాజీనామా



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీటీసీ కూరపాటి రమేష్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఏర్పడినప్పటి నుండి పార్టీ కోసం అనేక ఇబ్బందులు పడి, కడుపుకట్టుకుని ఉద్యమం చేస్తే ఇప్పుడు తెలంగాణ ద్రోహులకు, పెద్ద పీట వేస్తూ ఉద్యమకారులను అవమానపరుస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మె, సాగరహారం, వేలేరు అంబేడ్కర్ చౌరస్తా వద్ద మేధావివర్గంతో కలిసి కులసంఘాలు, యువతనిమమేకం చేసి సుదీర్ఘ కాలం రిలే నిరాహార దీక్షలు చేస్తూ రాష్ట్రం సిద్ధించే వరకుపోరాటం చేస్తే ఉద్య మం చేసిన ఏవర్గానికి కూడా న్యాయం చేయకుండా దాదాపు దశాప్తపు పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి తన విధానాలతో ఉద్యమకారులను మోసం చేసి ఉద్యమ ద్రోహులను అందలమెక్కించిందని విమర్శించారు. ఆయనతో పాటు తెలంగాణ జాగతి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రంజిత్ తదితరులు రాజీనామా చేశారు.

'దళిత బంధు'పై అపోహలొద్దు



నవతెలంగాణ-నెక్కొండ

కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం పైన దళితులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, ఇది నిరంతర ప్రక్రియగా చేపట్టే పథకమని, ప్రతి ఏటా అమలు చేసి దళితుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతునదని ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షులు కల్లేపెల్లి సురేష్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఈదునూరి రమేష్ అధ్యక్షతన దళిత కాలనిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు కల్లేపెల్లి సురేష్, డివిజన్ నాయకులు కోట డేవిడ్, టిఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు అరేపల్లి బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మైసి శోభన్, మండల నాయకులు ఈదునూరి వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జాతీయ పార్టీల అసత్యపు ప్రచారాలు ఎవరు నమ్మొద్దని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మైసీ శోభన్, మాజీ ఎంపిటిసి బొల్లేబోయిన వీరస్వామి, సొసైటీ డైరెక్టర్ లావుడ్య యాకూబ్, నాయకులు అకినేపల్లి నవీన్ కుమార్, బత్తిని వెంకన్న, మాజీ సర్పంచ్ ఈదునూరి సమ్మయ్య, తాళ్ళ చిన్న వెంకన్న, ఈదునూరి వెంకన్న, రేకుల రాజయ్య, ఈదునూరి పూలమ్మ, ఈదునూరి సంపత్, శాగంటి యాకలక్ష్మి, శాగాంటి గొలమ్మ, కట్టమ్మ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కిట్స్ సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా పుస్తక ప్రదర్శన



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో గురువారం ఘనంగా బుక్ ఎగ్జిబీషన్ గురువారం ఘనంగా నిర్వహించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల కోసం ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ అధ్యక్షతన నిర్వహించిన బుక్స్ ఎగ్జిబీషన్‌లో కేయూ లైబ్రరీ సైన్స్ విభాగపు ప్రొఫెసర్ యం.అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ వినూత్న ఆవిష్కరణకు, ఆధునిక సాంకేతకతను జోడించడానికి గ్రంథాలయాలు ఐసిటిటూల్స్‌తో కీలక పాత్రను పోషిస్తున్నాయన్నారు. పుస్తక పరిచయం, పఠనం వల్ల మానసిక ఆరోగ్యానికి, జ్ఞాన సముపార్జనకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విల్లే, పెయర్సన్, యస్‌బి.ఆక్స్‌ఫర్డ్, ఎల్సీవిర్ అనే ప్రముఖ పబ్లిషర్స్ యొక్క నూతనంగా ఆవిష్కరించిన పుస్తకాలను ప్రదర్శించినట్లు తెలిపారు. కిట్స్ వరంగల్ సంస్థ అందిస్తున్న సెంట్రల్ లైబ్రరీ సౌకర్యాల వినియోగంపై విద్యార్థులు దష్టి సారించాలని కోరారు. తాజా సాంకేతిక డొమైన్‌లపై జ్ఞానాన్ని నవీకరించడానికి లైబ్రరీలో ఎక్కువ సమయం గడపడం చాలా ముఖ్యమన్నారు. ఐస్యేర్‌ఆర్‌ఈ సంస్కతిని పెంపొందించడానికి, లైవ్ ప్రాజెక్ట్‌ను రూపొందించడానికి విద్యార్థి సంఘం ప్రయోజనం కోసం మేము ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను కూడా ప్రవేశపెట్టామని ఇంచార్జి ప్రిన్సిపాల్ వేణుమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, 16115 శీర్షికలు, బ్యాక్‌వాల్యూమ్‌లు ఉన్నాయని, 6022 ఇ-పుస్తకాలు, ఎఐసీటిఈ తప్పనిసరి జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా 50866 ఆన్‌లైన్ జర్నల్స్‌తో 84 575 పుస్తకాలు అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను మా యాజమాన్యం కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.కోమల్ రెడ్డి, లైబ్రేరియన్ కె.ఇంద్రసేనారెడ్డి, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం. శ్రీలత, డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ సెంటిల్ మురుగన్, డాక్టర్ యం. శ్రీకాంత్, ఎం. నిరంజన్, లైబ్రరీ సిబ్బంది, ప్రిన్సిపల్ ఆఫీస్ సూపరింటెండెంట్ జి.రవీందర్, డీన్స్, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే హఫీజ్, శంషుద్దీన్, రమేష్ ల ఆధ్వర్యంలో వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షంలో గురువారం యువకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఎండి రబ్బాని, ఎండి ఖదీర్, ఎస్.కె ఖదీర్, తోపాటు మరో 40 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, అమ్మరాజు కుమార్, మచ్చర్ల స్టాలిన్, ఆడెపు అశోక్, ప్రభాకర్, బండ్ల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా తరలిస్తున్న డబ్బులు పట్టివేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎలాంటిఅనుమతులు లేకుండా 2 లక్షల 32వేల వేల 290 రూపాయలను సీజ్ చేసినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై గోదారి రాజకుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకుంటున్నామన్నారు.

రసాయనిక ఎరువుల వినియోగంతో నిస్సహిత స్థితిలోకి నేలలు

నవతెలంగాణ-శాయంపేట

రైతులు పంట సాగులో అధిక మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల నేల నిస్సహిత స్థితిలోకి మారి సరైన దిగుబడి రావడం లేదని ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర కార్యాలయంలో గురువారం పియు మేనేజర్ ప్రియాంక రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇన్నారెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతులందరూ నేల పునర్వాదక వ్యవసాయ పద్ధతులైనటువంటి భూసార యజమాన్య పద్ధతులను అవలంబించి, నేలలో భూసారం పెంచుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని సూచించా రు. నేలలో సేంద్రీయ కర్బనాన్ని పెంచడానికి వరంగల్ గోల్డ్, వర్మి కంపోస్ట్, పచ్చిరొటే ఎరువులు వినియోగించడం వల్ల నేలను కప్పి సారం కొట్టుకుపోకుండా సారవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రామ్మూర్తి, ప్రాజె క్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, పి యు మేనేజర్ అక్కల రమేష్, టెక్నికల్ కో-ఆర్డినేటర్ కుమారస్వామి, శ్రీనివాస్, క్షేత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వేదాంతకు షాక్

మైనింగ్‌కు వ్యతిరేకంగా నిరసన

- ఒడిశాలో దళితులు, ఆదివాసీల పోరాటం

భువనేశ్వర్ : ఒడిశాల్లో వైదాంత మైనింగ్‌కు అక్కడి దళితులు, గిరిజనుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. తమ నివాస ప్రాంతాన్ని, దాని గుర్తింపును మైనింగ్ నుంచి కాపాడుకునేందుకు సిద్ధమయ్యారు. తిజ్మాలి (ప్రభుత్వ రికార్డుల్లో 'సిజిమాలి'గా సూచిస్తారు) పర్వత ప్రాంతంలోని బంతేజీ గ్రామంలోని మహిళలు అక్టోబర్ 16న ఒడిశాలోని రాయగడలోని సుంగర్ పంచాయితీ కాశీపూర్ బ్లాక్‌లో జరిగిన షెడ్యూల్ పబ్లిక్ హియరింగ్‌లో ప్రజలు తమ వాదనలను వినిపించారు. "తిజ్మాలిని తవ్వడానికి ఎలా అనుమతిస్తాము? తిజ్మాలి మన ఆత్మ మన ఆత్మ లేకుండా మనం ఎలా జీవించగలం? మైనింగ్ ఇక్కడి ప్రాంతాన్ని నాశనం చేస్తుంది. అలా జరగడానికి మనం ఎలా అనుమతించగలం? మన కోసం, మన అడవుల కోసం, అందుబాటులో ఉన్న అన్ని విధాలుగా పోరాడుతాం. కానీ వేదాంతాకు మన ఆత్మను అప్పజెప్పం" అని అక్కడి ప్రజలు గట్టిగా నిర్ణయించుకున్నారు.

ఆదివాసీ, దళిత సంఘాలు తరతరాలుగా తిజ్మాలికి సంరక్షకులుగా ఉన్నారు. తిజ్మాలి అనేది స్వదేశీ ప్రాదేశిక వర్గాల చారిత్రక దుర్వినియోగం, వారి ఆధ్యాత్మిక జీవిత-ప్రపంచాలతో పరస్పర సంబంధానికి ఒక ఉదాహరణ. ఇది తూర్పు కనుమల శ్రేణి యొక్క 1,000 చ.కి.మీ పొడవున్న దక్షిణ భాగంలో భాగంగా ఉన్నది. ఇది కలహండిలోని థుముల్ రాంపూర్ బ్లాక్ మరియు ఒడిషాలోని రాయగడ జిల్లాలోని కాశీపూర్ బ్లాక్ రెండింటిలోనూ విస్తరించి ఉన్నది.

కలహండిలోని థుముల్ రాంపూర్ బ్లాక్, రాయగడ జిల్లాలో మొత్తం రాజ్యాంగబద్ధంగా ఐదో షెడ్యూల్‌లోని ప్రాంతాలు.

ఈ కొండలో సాసుబౌమాలి, బాటింగ్మాలి, మజింగ్మాలి, కుట్రుమాలి, ఖండువల్మాలి వంటి అనేక పొరుగు పర్వత శిఖరాలు ఉన్నాయి. ఈ మాలి (పర్వతం) ప్రతి ఒక్కటి ఈ ప్రాంతాలలో నివసించే స్వదేశీ జనాభా జీవన ప్రపంచంలో గొప్ప సామాజిక-జీవ-సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నది. కర్లపట్ వన్యప్రాణుల అభయారణ్యం యొక్క ఎకో-సెన్సిటివ్ జోన్, సహజమైన ఏనుగు, పులి, పాంగోలిన్ ఆవాసంగా చెప్తారు. అలాగే, థుముల్ రాంపూర్ బ్లాక్‌లోని ఖండువల్మాలికి ఆనుకొని ఉన్నది. ఇది ప్రతిపాదిత మైనింగ్ సైట్. ఇది తిజ్మాలి కొండలకు సమీపంలో ఉన్నది.

మార్చి 1న వేదాంత లిమిటెడ్ 1549.022 హెక్టార్ల (దాదాపు 1880 ఫుట్‌బాల్ మైదానాలకు సమానం) విస్తీర్ణంలో తిజ్మాలిలో బాక్సైట్ తవ్వకాల కోసం బిడ్డర్‌గా ఒడిశా ప్రభుత్వ స్టీల్ అండ్ మైన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నది. వేదాంత అంచనా వేసిన 311 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వ నుంచి సంవత్సరానికి 9 మిలియన్ టన్నులను వెలికితీయాలని ప్రతిపాదించింది.

ఆగష్టు 14న, ఎంఓఈఎఫ్‌సీసీ వేదాంతకు పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్, 2006 ప్రకారం నియమ నిబంధనలను మంజూరు చేసింది. ఒక నెలలోపు, సెప్టెంబర్ 13న, ఒడిశా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఓఎస్‌పీసీబీ) పబ్లిక్ హియరింగ్‌ల నిర్వహణకు నోటీసులు ఇచ్చింది. ఇది రాయగడ, కలహండి జిల్లాల్లో కంపెనీలు పర్యావరణ క్లియరెన్స్ ఆమోదం పొందేందుకు తప్పనిసరి ప్రక్రియ. "ఈ తప్పనిసరి ప్రక్రియలో భాగంగా



వేదాంత సమర్పించిన డ్రాఫ్ట్ ఈఐఏ నివేదిక తిజ్మాలి గురించిన కీలక సమాచారాన్ని అణిచివేసింది. ఈ నివేదిక కోసం నిర్వహించిన అధ్యయనాలు తప్పుడు వాదనల ఆధారంగా ఉన్నాయి. ఇది వేదాంతకు జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి తగినంత అవకాశాన్ని ఇస్తుంది" అని వేదాంత ఈఐఏ నివేదికను అధ్యయనం చేసిన ఒక వన్యప్రాణి జీవశాస్త్రవేత్త అన్నారు.

తిజ్మాలి గని లీజు ప్రాంతం రాయగడ, కలహండి అనే రెండు అడ్మినిస్ట్రేటివ్ జిల్లాల పరిధిలోకి వస్తుంది కాబట్టి ప్రతి జిల్లాకూ ప్రత్యేక పబ్లిక్ హియరింగ్‌లు ఉండాలి. దీని ప్రకారం, మొదటి పబ్లిక్ హియరింగ్ అక్టోబరు 16న రాయగడ కోసం కాశీపూర్ బ్లాక్‌లోని సుంగర్ పంచాయతీలో, రెండోది అక్టోబర్ 18న థుముల్ రాంపూర్ బ్లాక్‌లోని కెర్పై పంచాయితీలో కలహండి కోసం నిర్వహించబడింది. ఇందులో ఇక్కడి ప్రజలు వేదాంతకు వ్యతిరేకంగా తమ వాదనలను వినిపించారు. మైనింగ్‌ను వ్యతిరేకించారు.

మైనింగ్ నిర్వహణ కోసం వేదాంత కంపెనీ చేసిన కుటిల యత్నాలను సైతం అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. పబ్లిక్ హియరింగ్‌లో మైనింగ్ ప్రాజెక్ట్‌కు మద్దతుగా ప్రజలను ఆకర్షించడానికి డబ్బు, ఉచితాలను వాగ్దానం చేసింది. జులై 30న అనేక గ్రామాలకు చెందిన సుమారు 200 మంది మహిళలు, యువకులు, పురుషులు వేదాంత మైనింగ్ ప్రాజెక్ట్‌ను నిరసించారు. గ్రామసభ ఆమోదం లేకుండా తమ గ్రామాల్లోకి ప్రవేశించినందుకు వేదాంత కంపెనీవారిని మందలించారు. అలాగే, ఆగష్టు 4న, వందలాది మంది ప్రజలు లక్రిస్ గ్రామంలో గుమిగూడి ఉండగా.. వేదాంత మైనింగ్ ప్రాజెక్ట్‌కు అంగీకరించడానికి గ్రామస్తులకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించినందుకు కంపెనీ అధికారులను మరోసారి ప్రజలు ఎదురించారు. అయినప్పటికీ, కంపెనీ అధికారులు గ్రామాల్లోకి ప్రవేశించి తిజ్మాలి కొండపైకి వెళ్లడానికి అనేక ప్రయత్నాలు చేశారు. మైనింగ్ ప్రాజెక్టుకు మద్దతుగా రూ.1,500 జమ చేస్తామని హామీ ఇవ్వడంతో అధికారులు ప్రజల బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వివరాలను సేకరిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. "కొండల మైనింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అందుకే పోలీసులు మమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. తరచూ అర్ధరాత్రి దాడులు చేస్తున్నారు. మా ఊరి యువకులు, పెద్దలు అడవుల్లో తలదాచుకుంటున్నారు. వేదాంత-మైత్రి ఇక్కడికి వచ్చినప్పటి నుండి మాకు జీవితం దుర్భరంగా మారింది" అని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

డాక్టర్ రవికుమార్‌పై చర్యలు తీసుకోండి

- రిజ్వీకీ, టీఎస్ఎంసీ రిటర్నింగ్ అధికారికీ హెచ్ఆర్‌డీఏ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) ఎన్నికల్లో నిలోఫర్ ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం మాజీ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ అక్రమాలకు పాల్పడుతున్నారని హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) ఆరోపించింది. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హెచ్ఆర్‌డీఏ తరపున అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.మహేశ్ కుమార్ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీతో పాటు టీఎస్ఎంసీ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పూర్తి చేయని బ్యాలెట్ పేపర్లు (బ్లాంక్ పోస్టల్ బ్యాలెట్)లను సేకరించాలని పోస్ట్ గ్రాడ్యుయేట్లపై ఒత్తిడి తెస్తూ బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. డాక్టర్ రవికుమార్ వాట్సప్ మెసేజ్‌లతో కూడిన స్క్రీన్ షాట్‌ను ఫిర్యాదుతో జత చేసినట్టు మహేశ్ కుమార్ తెలిపారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- ఈ మేరకు సీబీఐకి సిఫారసు చేయాలి
- కేంద్ర హెూం మంత్రికి మణిపూర్‌లోని ఐటీఎల్ఎఫ్ విజ్ఞప్తి

ఇంఫాల్ : మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న జాతి కలహాల విషయంలో నిష్పక్షపాతంగా, సమానంగా వ్యవహరించాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌లను ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం (ఐటీఎల్ఎఫ్) కోరింది. ఈ మేరకు ఏజెన్సీకి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసింది. చురచంద్‌పూర్ జిల్లాలోని గుర్తింపు పొందిన కుకి-జో తెగల సమ్మేళనం అయిన ఐటీఎల్ఎఫ్ "దౌర్జన్యాలకు నిరసనగా కుకీ-జో-మెజారిటీ చురచంద్‌పూర్ పట్టణంలో భారీ ర్యాలీ తర్వాత డిప్యూటీ కమిషనర్ ద్వారా అమిత్ షా, సూద్‌లకు సమర్పించిన 10 పేజీల మెమోరాండంలో తన అభ్యర్థనను చేసింది. నిరసనకారులు మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దర్యాప్తు సంస్థలు మెయిటీ కమ్యూనిటీ ద్వారా గిరిజనులపై అఘాయిత్యాల కేసులను దర్యాప్తు చేయాలని డిమాండ్ వినిపించారు. మే 3న ప్రారంభమైన జాతిహింస ఘర్షణలో కనీసం 181 మంది మరణించిన విషయం విదితమే. ఈ అల్లర్లను నియంత్రించే విషయంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం

- కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అన్ని రంగాల్లో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం విమర్శించారు. తెలంగాణతో తనకు 2008 నుంచి అనుబంధముందని తెలిపారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం తెలంగాణలోనే ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం బాగా పెరిగిందన్నారు. ఇది జాతీయ సగటు కన్నా ఎక్కువ ఉందని చెప్పారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలూ ఎక్కువగానే ఉన్నాయని చెప్పారు. వ్యాట్ ఎక్కువగా వసూలు చేస్తోందన్నారు. తెలంగాణలో నిరుద్యోగ రేటు 7.8 (పురుషులు), 9.5 (మహిళలు)గా ఉందన్నారు. గ్రామీణ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కన్నా తెలంగాణలో అధికంగా ఉందన్నారు. రాష్ట్రంలో 1.91 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 20వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీలో 22 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయ్యారని గుర్తు చేశారు. వారికి నిరుద్యోగ భృతి చెల్లించడంలో సర్కారు విఫలమైందన్నారు. రాష్ట్ర అప్పులు రూ.3.66 లక్షల కోట్లకు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సంక్షేమ పథకాల అమలు కష్టంగా మారిందన్నారు. విద్య, వైద్యానికి కేటాయింపులు దారుణంగా పడిపోయాయని విమర్శించారు. పోషకాహార లోపంతో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది సరుకులు

ప్రతి రైతుకు భూఆధార్‌కార్డు

- ధరణి స్థానంలో భూ మాతా లేదా భూభారతి పోర్టల్
- అసైన్డ్ భూములకు యాజమాన్యపు హక్కులు
- పేదల పెళ్లిళ్లకు రూ. లక్ష ఆర్థిక సాయం, తులం బంగారం
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోను నేడు ఆవిష్కరించనున్న ఖర్గే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోను శుక్రవారం విడుదల కానుంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గాంధీభవన్‌లో శుక్రవారం ఆ ప్రణాళికలను ఆవిష్కరించనున్నారు. అన్ని వర్గాలను ఆకర్షించే విధంగా మ్యానిఫెస్టోను సిద్ధం చేశామని కాంగ్రెస్ చెబుతుంది. ఆరు గ్యారంటీలకు అనుబంధంగా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా పలు అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినట్టు తెలిసింది. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ అన్ని ప్రజా, కుల సంఘాలు, మత పెద్దలు, అనేక సామాజిక వర్గాలకు చెందిన నాయకులను, ఉద్యోగులు, నిరుద్యోగులను సంప్రదించి ప్రణాళికను రూపకల్పన చేసినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలివే...

- ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణమాఫీ
- రూ.3లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలు
- వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్
- ధరణి స్థానంలో భూమాతా లేదా భూభారతి పోర్టల్...ప్రతి రైతుకు భూ ఆధార్‌కార్డు ఇస్తాం.
- ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్...సకాలంలో నోటిఫికేషన్లు
- సీపీఎస్ రద్దు...పాత పెన్షన్ స్కీమ్ అమలు
- అసంఘటిత కార్మికుల కోసం కార్పొరేషన్
- బీసీలకు 12 కార్పొరేషన్లుతోపాటు వైశ్యులకు సైతం కార్పొరేషన్ .
- ఎంబీసీలకు ప్రత్యేక కార్పొరేషన్
- అభయహస్తం పునరుద్ధరణ
- విద్యార్థులకు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం
- పోడు భూములకు పట్టాలు
- వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ రూ.6వేలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, మెట్రోలో ఉచిత ప్రయాణం, మీడ కమిషన్ ఏర్పాటు
- ఆరోగ్య శ్రీ పరిమితి రూ 10 లక్షలకు పెంపు... దాని పరిధిలోకి మోకాలి సర్జరీ
- ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డులు
- ప్రయివేటు విద్యాలయాల్లో బోధన, బోధనేతరులకు ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేక జీవో జారీ
- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ
- గ్రామ పంచాయతీలకు చెరువుల నిర్వహణ, మరమ్మతుల బాధ్యత అందుకోసం తగినన్ని నిధులు
- మెగా డీఎస్సీ ప్రకటించి.. ఆరు నెలల్లో టీచర్ పోస్టుల భర్తీ
- బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయింపు
- మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం
- మూతబడిన దాదాపు 6వేల పాఠశాలలను పున్ణప్రారంభిస్తాం
- కొత్తగా నాలుగు ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేస్తాం
- ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరించి మెరుగైన వైద్యం అందిస్తాం
- భూహక్కుల సమస్యల పరిష్కారానికి ల్యాండ్ కమిషన్ ఏర్పాటు
- సర్పంచ్‌ల ఖాతాల్లో గ్రామ పంచాయతీ అభివద్ధి నిధులు జమ
- గామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు రూ.1,500 గౌరవ వేతనం
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ డీఏలు చెల్లిస్తాం
- కొత్త పీఆర్సీ ఏర్పాటు చేసి.. ఆరు నెలల్లో అమలు చేస్తాం
- ఇప్పటికే ఆరు గ్యారంటీలతోపాటు రైతు, మహిళా, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల హామీ

అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కేటీఆర్, గోరటి వెంకన్నకు అనుమతి ఎలా ఇచ్చారు

ఎన్నికల కమిషన్‌కు నిరంజన్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్తగా నిర్మించిన అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కేటీఆర్, గోరటి వెంకన్న ఇంటర్వ్యూకు అనుమతి ఎలా ఇచ్చారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అక్కడ కొత్త సచివాలయం, అంబేద్కర్ విగ్రహం కనపడేలా షూటింగ్ చేశారని ఆరోపించారు. ఆ ఇంటర్వ్యూపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కవులు, కళాకారులకు గోరటి వెంకన్న ఒక మచ్చలా మారారని విమర్శించారు. కాంగ్రెస్‌కు కూడా అనుమతి ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌కు టీపీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసింది. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో టీపీఎస్ అధ్యక్షులు నీరా కిషోర్ ప్రకటించారు.

హంతకుడే సంతాపం తెలిపినట్టు చిదంబరం తీరు

మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ నేత చిదంబరం వ్యాఖ్యల తీరు హంతకుడే సంతాపం తెలిపినట్టు ఉందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన హరీశ్ రావు తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం ...దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగానే ఉద్యమంలో యువకులు బలిదానం చేశారని తెలిపారు. నెహ్రూ ప్రభుత్వం తాత్సారం కారణంగానే పొట్టి శ్రీరాములు చనిపోయారని చెప్పారు. అప్పటికే హైదరాబాద్ అనేది ఒక రాష్ట్రంగా ఉందనే విషయాన్ని చిదంబరం మరిచిపోయారని తెలిపారు.

18న బీజేపీ మ్యానిఫెస్టో : లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పార్టీ మ్యానిఫెస్టోను ఈ నెల 18న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా విడుదల చేయబోతున్నట్టు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రకటించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు రావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పోవాలన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా సిరిసిల్లలో, గజ్వేల్, కామారెడ్డిలో తండ్రీకొడుకులు కేసీఆర్, కేటీఆర్ ఓడిపోవడం ఖాయమని చెప్పారు. సందట్లో సడేమియా లాగా కాంగ్రెస్ దూరాలని చూస్తోందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 60 లక్షలకుపైగా ఉన్న యువత ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా మారారని చెప్పారు. నిరుద్యోగులు వాడవాడలా కేసీఆర్ ప్రభుత్వ మోసాలను వివరిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 3 లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. టీఎస్‌పీఎస్సీలో 25 లక్షల మంది యువకులు తమ పేర్లను నమోదుచేసుకుని నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయిగానీ యువతకు రాలేదని చెప్పారు.

నేడు అమిత్‌షా..19న నడ్డా రాక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా తెలంగాణకు రానున్నారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు అమిత్‌షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఐటీసీ కాకతీయలో ఆయన విశ్రాంతి తీసుకుని 18న ఉదయం 10:30కు హోటల్ కత్రియాలో బీజేపీ మ్యానిఫెస్టోను విడుదల చేస్తారు. ఆ తర్వాత సకలజనుల విజయ సంకల్ప సభల్లో(గద్వాల, నల్లగొండ, వరంగల్)లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం సికింద్రాబాద్లోని క్లాసిక గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. తదనంతరం ఆయన అహ్మదాబాద్‌కు వెళ్లిపోతారు.

చైనాకు అనుకూల దిశగా తైవాన్ ఎన్నికలు?



బీజింగ్ : తైవాన్‌లో జనవరిలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో సంయుక్తంగా పోటీచేయాలని ఆ దేశంలోని చైనా అనుకూల ప్రధాన ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఒకే అధ్యక్ష అభ్యర్థిని ఎన్నికల్లో నిలపాలని కొమిన్టాంగ్(కెఎమ్టి), తైవాన్ పీపుల్స్ పార్టీ(టీపీపీ) కూటమిగా ఏర్పడి ఈ మేరకు బుధవారం ఓ నిర్ణయానికి వచ్చాయి. ఎన్నికల్లో గెలిస్తే ఈ కూటమి సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుంది. ఈ కూటమి టీపీపీకి చెందిన కో వెన్ జె నిగానీ, కెఎమ్టి కి చెందిన హౌ యుహి ని గానీ ఇరువురి ఓటింగ్ గణాంకాల ఆధారంగా అధ్యక్ష అభ్యర్థిగా నిలబెట్టనున్నది. ఈ ఇద్దరిలో ఒకరు ఉపాధ్యక్షుడవుతారు.

పాలక డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ(డీపీపీ)కి చెందిన ప్రస్తుత తైవాన్ ఉపాధ్యక్షుడు లై చింగ్ టే అధ్యక్ష ఎన్నికల పోటీలో ముందున్నారు. తైవాన్ అధ్యక్షురాలుగావున్న సై ఇంగ్వెన్ స్థానంలో అధ్యక్షుడవ్వాలని ఈయన ఆశపడుతున్నాడు. సై ఇంగ్వెన్ ఇప్పటికే రెండు టర్మ్‌లు అధ్యక్షురాలుగా ఉంది. తైవాన్ రాజ్యాంగాన్ని అనుసరించి ఒక వ్యక్తి రెండు టర్మ్‌ల కంటే ఎక్కువ అధ్యక్షుడిగా ఉండకూడదు. ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడితే పాలక పార్టీ ఓడిపోయే అవకాశముంటుంది. అదే జరిగితే తైవాన్‌లో చైనా అనుకూల ప్రభుత్వం ఏర్పడుతుంది.

2016లో సై అధ్యక్షురాలైన తరువాత చైనాతో తైవాన్ సంబంధాలు దెబ్బతిన్నాయి. సై అమెరికాకు చెందిన రాజకీయ నాయకులకు ఆతిథ్యం ఇవ్వటం, అమెరికా ఆయుధాలను కొనుగోలు చేయటంవంటి కవ్వింపు చర్యలకు పాల్పడటం జరిగింది. తైవాన్‌లో శాంతి, సుస్థిరతల కోసం చైనాతో సత్సంబంధాలను ఏర్పరచుకోవటానికి బదులుగా డీపీపీకి చెందిన సై కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని కెఎమ్టీ, టిపిపి పార్టీలు ఆరోపిస్తున్నాయి.

పెన్షన్ పెంచకుంటే మోడీ ప్రభుత్వాన్ని ఓడిస్తాం

- టీఏపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పెన్షన్ పెంచకపోతే కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఓడిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి హెచ్చరించారు. టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని బర్కత్‌పుర వద్ద రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కార్యాలయం ముందు "ఈపీఎస్ పెన్షనర్ల విద్రోహ దినం" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు చెల్లించాలనీ, డీఏ జతచేయలనీ, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 74 లక్షల ఈపీఎస్ పెన్షనర్లలో 50 శాతం మందికి నెలకు రూ.వెయ్యిలోపు పెన్షన్‌తో దుర్భరమైన జీవితం గడపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ పెంచని మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రీజనల్ పీఎఫ్ కమిషనర్‌ను కలిసి పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర నాయకులు ఎమ్ఎన్ రెడ్డి, పి నారాయణరెడ్డి, ఎన్ బ్రహ్మాచారి, నరహరి, రాధాక్రిష్ణ, నర్సప్ప, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

సహారాపై కేసు కొనసాగుతుంది

- సెబీ చైర్‌పర్సన్ మధాబీ వెల్లడి



ముంబయి : సుబ్రతా రాయ్ మరణించినప్పటికీ సహారా గ్రూపుపై కేసులు యథాతథంగా కొనసాగుతాయని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) చైర్‌పర్సన్ మధాబీ పూరీ బుచ్ వెల్లడించారు. ముంబయిలో జరిగిన ఫిక్కీ సమావేశంలో మధాబీ మాట్లాడుతూ ఒక సంస్థ నిర్వాహకుడు జీవించి ఉన్నా లేకున్నా.. దానిపై ఉన్న కేసులు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. 2008 సమయంలో సహారా గ్రూపులోని సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ఐఆర్ఇసిఎల్), సహారా హౌసింగ్ ఇన్వెస్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌హెచ్ఐసిఎల్) నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి దాదాపు రూ.20వేల కోట్లు నిధులు సమీకరించి.. ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాయి. రెగ్యులేటరీ చట్టాలను ఉల్లంఘించిన ఈ చర్యలపై సెబీ విచారణ చేపట్టింది. సెబీ నిబంధనలకు విరుద్ధంగా ఆప్షనల్లీ ఫుల్లీ కన్వర్టిబుల్ డిబెంచర్స్ జారీ చేసి మూడు కోట్ల మంది మదుపర్ల నుంచి నిధులు సమీకరించింది. ఈ సేకరించిన నిధులను రీఫండ్ చేయాలని 2011లో సహారా గ్రూప్ సంస్థలకు సెబీ ఆదేశాలు జారీ చేసింది. సుబ్రతా రాయ్ సెబీ ఆదేశాలను విస్మరించారు. ఇది కాస్తా సుప్రీంకోర్టుకు చేరింది. ఆ తర్వాత సెబీ నిర్ణయం సరైందేనని.. రాయ్ అవకతవకలకు పాల్పడ్డారని అత్యున్నత న్యాయ స్థానం తేల్చింది. దోషిగా తేల్చుతూ.. జైలు శిక్ష సైతం విధించింది. మదుపర్ల నుంచి సేకరించిన నిధులపై 15 శాతం వడ్డీతో వారికి చెల్లించాలని 2012 ఆగస్టులో ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా ఇన్వెస్టర్లకు సొమ్ము రీఫండ్ చేసేందుకు రూ.25 వేల కోట్ల నిధులను సెబీ వద్ద సహారా డిపాజిట్ చేసింది. కానీ, నాటి నుంచి ఇప్పటి వరకూ మదుపర్లకు సెబీ కేవలం రూ.138 కోట్లు మాత్రమే రీఫండ్ చేసింది. సుప్రీంకోర్టు నియమించిన కమిటీకి ఇన్వెస్టర్లు సమర్పించిన ఆధారంగా పేమెంట్స్ జరుగుతున్నాయని మాధాబీ పురీ బుచ్ తెలిపారు.

భారత్‌లో మరింత బలోపేతమైన సేవలు

- ఎయిర్ ఆసియా సీఈఓ వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించామని ఎయిర్ ఆసియా ఏవియేషన్ లిమిటెడ్ గ్రూప్ సీఈఓ బో లింగం తెలిపారు. భారత్ తమకు ఎల్లప్పుడూ కీలకమైన మార్కెట్ అని పేర్కొన్నారు. తాము ఈ ఏడాది జనవరి - నవంబర్ మధ్య భారతదేశం నుండి 16,01,601 మందిని గమ్యస్థానాలకు చేర్చామన్నారు. ఇది తమ ఛార్జిలు, కనెక్టివిటీ ద్వారా సాధ్యమైందన్నారు. తాము భారతదేశంలో మా ఉనికిని మరింతగా బలోపేతం చేసుకోవడాన్ని కొనసాగిస్తామన్నారు.. త్వరలో తిరువనంతపురానికి కొత్త మార్గాన్ని ప్రారంభించడంతో సహా మా విస్తరణ ప్రణాళికలను ప్రకటించడానికి సంతోషిస్తున్నామన్నారు.

యూకో బ్యాంకు ఖాతాల్లోకి రూ.820 కోట్ల జమ..

- ఐఎంపీఎస్‌లో లోపం..!

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్ సిస్టమ్‌లో సాంకేతిక లోపంతో బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లో రూ.820 కోట్లు జమ అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన బ్యాంక్ రూ.649 కోట్లు రికవరీ చేసింది. ఇమిడిటే పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) సిస్టమ్‌లో సాంకేతిక లోపం నెలకొనడంతో ఈ సమస్య ఉత్పన్నమయినట్టు సమాచారం. ఈ పొరపాటు గుర్తించిన వెంటనే బ్యాంక్ యాజమాన్యం వేగంగా ఆయా ఖాతాలను బ్లాక్ చేసింది. అయినప్పటికీ 79 శాతం సొమ్మును మాత్రమే రికవరీ చేసినట్టు తెలిపింది. మరో రూ.171 కోట్లు వెనక్కు తెప్పించాల్సి ఉందని రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. ఈ నెల 10-13 తేదీల మధ్య ఐఎంపిఎస్‌లో సాంకేతిక లోపంతో పొరపాటున తమ బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లో జమ అయ్యాయని యూకో బ్యాంక్ తెలిపింది. ఈ పొరపాటు వ్యవహారం ఈ నెల 15 బయటకు వచ్చింది.

వరంగల్ సీఖో పైసోకి భాషా నిర్వహించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

నవతెలంగాణ - హైదరాబాద్

కోటక్ మ్యూచువల్ ఫండ్, వరంగల్ లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) భాగస్వామ్యంతో తన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్, అవగాహన కార్యక్రమం, సీఖో పైసో కి భాషని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, సెంటర్ ఫర్ ఇన్వెస్ట్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ లెర్నింగ్ (సీఐఈఎల్) నుండి 500మందికి పైగా నిష్ణాతులైన శిక్షకులను కోటక్ మ్యూచువల్ ఫండ్ తీసుకువచ్చింది. ఈసందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ (వరంగల్), ప్రిన్సిపల్, పి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... తమ ఉపాధ్యాయులు డబ్బును తెలివిగా నిర్వహించడం గురించి తెలు సుకోవడానికి ఈ కార్యక్రమంలో భాగమైనందుకు తాము సంతోషిస్తు న్నామన్నారు. ఇది దీర్ఘకాలంలో సంపదను నిర్మించడా నికి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి వారికి సహాయపడు తుంద న్నారు. కోటక్ మ్యూచువల్ ఫండ్ డిజిటల్ బిజినెస్, మార్కెటింగ్, అనలిటిక్స్ హెడ్ కింజల్ షా మాట్లాడుతూ... ఈ పెట్టుబడిదారుల విద్య, అవగాహన కార్యక్రమం సీఖో పైసో కి భాషా ద్వారా ఆర్థిక సాధికారతను పెంపొ ందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. మన దేశం భవిష్యత్ ను రూపొందించడంలో, కొత్త తరాన్ని తీర్చిదిద్దటంలో ఉపాధ్యా యులు కీలక పాత్ర పోషిస్తారని తాము విశ్వసిస్తున్నామన్నారు.

ఎస్ఓటీసీ ట్రావెల్ దాని రిఫ్రెష్ బ్రాండ్ స్థానాన్ని ఆవిష్కరించింది

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ట్రావెల్ మరియు టూరిజం కంపెనీలలో ఒకటైన ఎస్ఓటీసీ ట్రావెల్, 74 సంవత్సరాలకుపైగా వారసత్వం కలిగిన భారతీయ-పెరిగిన బ్రాండ్. ఈ రోజు, 'భారత యాత్రికుడిని ఎస్ఓటీసీ కంటే ఎవరూ బాగా అర్థం చేసుకోలేరు' అని కంపెనీ దృఢంగా విశ్వసిస్తోంది. దాని గొప్ప వారసత్వం మరియు మార్గదర్శక సూత్రానికి అనుగుణంగా, ఎస్ఓటీసీ అసమానమైన శ్రేష్ఠతతో భారతీయుల విభిన్న ప్రయాణ అవసరాలను అందించడానికి అంకితమైన దాని ఏకైక మిషన్పై దృష్టి సారించి దాని రిఫ్రెష్ బ్రాండ్ స్థానాన్ని ఆవిష్కరించింది. రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ స్థానం, కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి కీలకమైన అంశంగా, ఎస్ఓటీసీ కస్టమర్ వారికి ఎస్ఓటీసీ అంటే ఏమిటో నిర్వచిస్తారు. ఈ ఉద్దేశాన్ని ప్రదర్శించడానికి, ఎస్ఓటీసీ విస్తృతమైన మల్టీమీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది డిజిటల్, సోషల్ మరియు ప్రింట్ మీడియా యొక్క ఆచరణీయ మిశ్రమాన్ని కలిగి ఉంది. ప్రచారం దాని సృజనాత్మకత మరియు ఆవిష్కరణ కోసం నిలుస్తుంది. ఉదాహరణకు, స్విమ్మింగ్' ఓవర్ ది కోరల్స్' ఎస్ఓటీసీ యొక్క ప్రతి అక్షరాన్ని తెలివిగా అనుసంధానిస్తుంది.

రూ. 2.86 కోట్ల నగదు పట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో అధికారులు గురువారం రూ.7,95,01,242 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఇందులో రూ. 2,86,29,543 నగదు, రూ.2,94,16,524 విలువ చేసే మద్యం పట్టుబడింది.రూ. 59,19,500 విలువ చేసే మత్తు పదార్థాలు, రూ.1,11,24,000 విలువ చేసే బంగారం, వెండి, రూ.44,11,675 విలువ చేసే ఇతర వస్తువులను అధికారులు పట్టుకున్నారు..అక్టోబర్ 9నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ. 577,32,24,246 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను పట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు.